జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 296 విశాఖపట్నం | శుక్రవారం 23 జూన్2023 | 8 పేజీలు | వెల : 5.00

కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

## బీజేపీపై అందరం కలిసి ఒక కుటుంబంలా పోరాడుతాం: మమతాబెనర్జి




కోల్‌కతా: కేంద్రంలో నియంతృత్వ పాలనతో దేశ ప్రజలు విసిగిపోయారని, వచ్చే సాధారణ ఎన్నికల్లో అన్ని పార్టీలు కలిసి ఒక కుటుంబంలా బీజేపీపై పోరాడి ఓడిస్తామని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, పశ్చిమబెంగాల్ముఖ్యమంత్రి మమతాబెనర్జి అన్నారు. ఇవాళ పట్నాలో ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ ఇంటికి వెళ్లిన మమతా బెనర్జి.. లాలూని, ఆయన సతీమణి, బీహార్ మాజీ సీఎం రబ్రీదేవిని.. లాలూ తనయుడు, బీహార్ డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్‌ను కలిసి మాట్లాడారు.

(మిగతా 2లో..)

# రెండు బయో ఇథనాల్ ఎనర్జీ ప్లాంట్ లకు జగన్ శంఖుస్థాపన

అమరావతి : నెల్లూరు జిల్లా సర్వేపల్లిలో నిర్మించనున్న రెండు బయో ఇథనాల్ ఎనర్జీ ప్లాంట్లకు ముఖ్యమంత్రి జగన్ శంకుస్థాపన చేశారు. తన కార్యాలయం నుంచి వర్చువల్ గా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రూ. 925 కోట్ల వ్యయంతో ఈ ప్లాంట్లను నిర్మిస్తున్నారు. క్రిబ్కో విశ్వసముద్ర ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్లాంట్లను నిర్మిస్తున్నారు. వీటి వల్ల స్థానికంగా ఉన్న దాదాపు 75 శాతం యుతకు ఉపాధి లభిస్తుంది.కాగా, గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ సంస్థను కూఆ ప్రారంభించిన జగన్ క్రిభ్ కో గ్రీన్ ఎనర్జీ, విశ్వసముద్ర బయో ఎనర్జీ, సీసీఎల్ ఫుడ్ అండ్ బేవరెజెస్ పరిశ్రమలకు వర్చువల్ గా శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, గుడివాడ అమర్ నాథ్, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హరి నారాయణ్ పాల్గొన్నారు.



## ఢిల్లీ ఆర్డినెన్స్‌ను కాంగ్రెస్ వ్యతిరేకించకపోతే.. విపక్షాల సమావేశాన్ని బహిష్కరించనున్న ఆప్



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీపై పెత్తనం కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెచ్చిన ఢిల్లీ ఆర్డినెన్స్‌ను కాంగ్రెస్ వ్యతిరేకించాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) డిమాండ్ చేసింది. లేనిపక్షంలో బీహార్ సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలో శుక్రవారం పాట్నాలో జరుగనున్న విపక్షాల మెగా సమావేశాన్ని బహిష్కరిస్తామని పరోక్షంగా హెచ్చరించింది. అయితే మెగా విపక్షాల సమావేశంలో ఢిల్లీ ఆర్డినెన్స్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చి చర్చించాలని ఆప్ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కోరారు. పార్లమెంట్‌లో ఈ బిల్లు ఆమోదం పొందింతే బీజేపీయేతర రాష్ట్రాల అధికారాలను కూడా కేంద్ర ప్రభుత్వం ఇలాంటి చట్టాల ద్వారా హరిస్తుందని హెచ్చరించారు. అందుకే ఈ అంశంపై అన్ని రాజకీయ పార్టీలు స్పష్టత కలిగి ఉండాలంటూ ప్రతిపక్ష పార్టీల అధినేతలకు ఆయన లేఖ రాశారు.కాగా, కాంగ్రెస్, ఆప్ మధ్య వార్ నడుస్తున్నది. ఈ నేపథ్యంలో ఢిల్లీ ఆర్డినెన్స్‌పై కాంగ్రెస్ పార్టీ ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. అయితే ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా విపక్ష పార్టీల మద్దతు కూడగట్టేందుకు సీఎం అరవింద్ కేజ్రీవాల్ తెగ ప్రయత్నిస్తున్నారు.

# ఎపికి పోలీస్ కొత్త బాస్ ఎవరు?




అమరావతి, :రాష్ట్రంలో రాజకీయం వేడెక్కుతోంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రభుత్వం కీలకమైన అంశాలపై దృష్టి సారిస్తోంది. ముందు ముందు ఎన్నికల ఏడాది కావడంతో శాంతి భద్రతలు అత్యంత ప్రధానంగా మారాయి. రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్య నెలకొందని ప్రతిపక్ష, రాజకీయ పార్టీలు విమర్శలు సంధిస్తున్న తరుణంలో పోలీసుశాఖ ను పటిష్టం చేయడంతో పాటు వచ్చే ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నిర్వహణ సమర్ధవంతంగా జరగాలి. అందుకు పోలీసుశాఖను పూర్తి స్థాయిలో సమాయత్తం చేయాల్సి ఉంది. సరిగ్గా ఎన్నికల ముందు పోలీసు శాఖపై ప్రతిపక్షాల ఆరోపణలకు అవకాశం ఇవ్వకూడదు. అందుకే ఇప్పుడే అంతా సెట్‌రైట్ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో డీజీపీ వ్యవహారం తెర మీదకు వచ్చింది. ప్రస్తుతమున్న డీజీపీ కెవి రాజేంద్రనాథ్ రెడ్డి ఇన్‌ఛార్జిగా మాత్రమే కొనసాగుతున్నందున ప్రభుత్వానికి డీజీపీ నియామకం అత్యంత కీలకంగా మారినట్లు తెలుస్తోంది. ఇప్పుడిదే అటు ప్రభుత్వ వర్గాల్లోనూ, ఇటు పోలీసు శాఖలోనూ హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పుడున్న కసిరెడ్డినే కొనసాగించేలా కేంద్రం ఆమోదం లభించేలా లాంఛనాలు పూర్తి చేస్తారా లేక కొత్త డీజీపీ నియామకం చేపడతారా అన్న చర్చ కొనసాగుతోంది.అయితే రాజేంద్రనాథ్ రెడ్డి కన్నా సీనియర్లు రేస్‌లో ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎవరిని కోరుకుంటుందోనన్న సందేహంపై ఐపీఎస్ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. కెవి రాజేంద్రనాథ్ రెడ్డిని తప్పిస్తే రేస్‌లో ఉన్నట్లు చెబుతున్న ఇంటిలిజెన్స్ చీఫ్ పి సీతారామాంజనేయుల కు రాష్ట్ర పోలీసు ఫోర్స్ చీఫ్‌గా అవకాశం ద క్కనుందని విస్తృత ప్రచారం జరుగుతోంది. ఇదిలావుంటే డీజీపీ నియామకానికి సంబంధించి యుపీఎస్‌సీ నుంచి ఆమోదం లభించాల్సి ఉంది. ప్రస్తుతం ఇన్‌ఛార్జిగా కొనసాగుతున్న రాజేంద్రనాథ్ రెడ్డి నియామకాన్ని ఆమోదం తెలియచేయాలన్నా.. ఇంకెవరినైనా నియమించాలన్నా యుపీఎస్‌సీ సూచించిన వారిలో ఒకరిని రాష్ట్ర ప్రభుత్వం నియమించుకోవచ్చు. తాజా పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కసిరెడ్డితోపాటు మరో ఐదు పేర్లతో కలిపి డీజీపీ నియామకం కోసం సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది.

(మిగతా 2లో..)

# పార్టీ నేతలకు టీడీపీ అధిష్టానం హెచ్చరిక..

## ప్రత్యామ్నాయం చూసుకుంటామని అల్టిమేటం



అమరావతి, : తెలుగుదేశం పార్టీ ఎన్నికలకు పూర్తి స్థాయిలో సన్నద్ధమవుతోంది.ఈ సారి ఎన్నికల్లో ఎలాగైనా కోల్పోయిన అధికారాన్ని దక్కించుకోవాలని శత విధాల ప్రయత్నిస్తుంది. దీనిలో భాగంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు దగ్గరవుతూనే మరో వైపు పార్టీ ప్రక్షాళనకు అధిష్టానం చర్యలు చేపట్టింది. ఇప్పటికే నేతల పని తీరుపై నిఘా పెట్టిన ఆ పార్టీ అధిష్టానం ఇప్పుడు నేరుగా రంగంలోకి దిగింది. ప్రతి నియోజకవర్గంలో నేతల పని తీరును క్షుణంగా పరిశీలిస్తున్న చంద్రబాబు ఇప్పుడు ప్రక్షాళనపై దృష్టి పెట్టారు. అవసరమైన చోట మార్పులు, చేర్పులకు నిర్ణయం తీసుకుని వాటిని అమల్లోకి తీసుకొస్తున్నారు. గతానికి భిన్నంగా చంద్రబాబు నేతల పని తీరు పట్ల కొంత కఠినంగా వ్యవహరిస్తున్నారు.ఈ నేపథ్యంలోనే పని చేయని నేతలకు నేరుగా హెచ్చరికలు చేస్తున్నారు. ఇంట గెలిచి రచ్చ గెలవాలన్న సంకల్పంతో కఠిన నిర్ణయాలు తీసుకోవడంతో పాటు వార్నింగ్ లు ఇస్తున్నారు. తాజాగా జరిగిన సమీక్షలు, సమావేశాల్లో చంద్రబాబు పార్టీ నేతలకు అల్టిమేటం జారీ చేశారు. పార్టీలో పని చేస్తారా.. లేక తప్పుకుంటారా అని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పార్టీ కోసం పని చేయలేని వారు ఉంటే తప్పుకోవాలని ప్రత్యామ్నాయం చూసుకుంటామని తేల్చి చెప్పడంతో నేతలు షాక్ అయ్యారు. పని చేస్తానని చెబుతూ కాలయాపన చేస్తే ఊరుకునేది లేదని కఠినమైన నిర్ణయాలు, యాక్షన్ ఉంటుందని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలోనే కొన్ని నియోజకవర్గాల ఇంచార్జ్ ల మార్పుకు నిర్ణయం తీసుకుని వాటిని అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

(మిగతా 2లో..)

## రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయింది

### అధిష్టానానికి 9 మంది బిజెపి ఎమ్మెల్యేల మెమోరాండం



న్యూఢిల్లీ : బీరేన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలు పూర్తిగా విశ్వాసం కోల్పోయారని పేర్కొంటూ మణిపూర్‌కు చెందిన 9 మంది బిజెపి ఎమ్మెల్యేలు ఆరోపించారు. ఈ విషయంలో ఇప్పటికే వారు ప్రధానికి ఐదు అంశాలపై మెమోరాండం సమర్పించారు. ప్రభుత్వంపై, పరిపాలనపై విశ్వాసం, నమ్మకం లేదని ఎమ్మెల్యేలు అందులో పేర్కొన్నారు. ఈ మెమోరాండంపై తొమ్మిది మంది ఎమ్మెల్యేలు సంతకాలు చేశారు. వీరంతా మెయిటీ కమ్యూనిటీకి చెందినవారే కావటం గమనార్హం. కుకీ ఎమ్మెల్యేలు, మెయిటీ ఎమ్మెల్యేల మధ్య సమావేశం ఏర్పాటు చేయాలని వీరు అభ్యర్థించారు. మణిపూర్‌లోని అన్ని ప్రాంతాలలో ఏకరీతిలో కేంద్ర బలగాలను మోహరించాలని కోరారు. అయితే, ప్రభుత్వ వైఫల్యమంటూ బీరేన్ సింగ్‌పై సొంత పార్టీ ఎమ్మెల్యేలే ఇలా ప్రధానికి మెమోరాండం అందించటం రాజకీయంగా తీవ్ర చర్చకు దారి తీసింది. ఇది మణిపూర్ బిజెపిలో అసమ్మతి సెగ మరొక ఎపిసోడ్‌గా రాజకీయ విశ్లేషకులు పరిగణిస్తున్నారు. బీరెన్‌సింగ్‌కు విధేయులుగా ఉన్న మెయిటీ వర్గానికి చెందిన 28 మంది బీజేపీ ఎమ్మెల్యేలు కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్‌ను, నిర్మలా సీతారామన్‌లను కలిసిన .. ఈ తొమ్మిది మంది ఎమ్మెల్యేలు ప్రధానికి ఈ మెమోరాండంను సమర్పించారు.

## వరదల్లో చిక్కుకున్న వేలాది మంది ప్రజలు



అస్సాం : అస్సాంలో కురిసిన కుండపోత వర్షాలకు వందలాది గ్రామాలు నీటమునిగాయి. వేలాది మంది ప్రజలు వరదనీటిలో చిక్కుకుని ఎన్నో కష్టాలు పడుతున్నారు. అస్సాంలోని నల్బరీ జిల్లా అత్యధికంగా వరద ప్రభావానికి గురైంది. ఆ జిల్లాలోని ఆరు రెవెన్యూ సర్కిళ్ల పరిధిలోని సుమారు 45 వేల మంది ప్రజలు, 108 గ్రామాలు వరద నీటిలో చిక్కుకున్నాయి. ఇక మొయిరారంగ, బటాఫిలా గ్రామాల్లోని 200 కుటుంబాలు వరదల్లో చిక్కుకున్నాయి. వరద ప్రభావితమైన ఈ రెండు వందల కుటుంబ సభ్యులు ప్రస్తుతం రోడ్లపై టెంట్లు వేసుకుని ఆశ్రయం పొందుతున్నారు. కేవలం అస్సాం మాత్రమే కాదు.. పొరుగు దేశమైన భూటాన్‌లో గత కొన్నిరోజులుగా కుండపోత వర్షాలు కురిశాయి. దీంతో అక్కడ పగ్లాడియా నది నీటి మట్టం ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తోంది. ఈ నదీ ప్రవాహం పెరగడంతో గడచిన 24 గంటల్లో మరికొన్ని కొత్త ప్రాంతాలను కూడా వరద నీరు ముంచెత్తింది. ఇక నల్బరీ జిల్లాలోని ఘెగ్రాపర్, తిహు, బార్‌భాగ్, ధామ్‌ధామా ప్రాంతాల్లోని దాదాపు 90 గ్రామాలు వరద నీటమునిగాయి. దీంతో చాలామంది గ్రామస్తులు ఇంటిని వదిలి.. ఎత్తైన ప్రదేశాలు, రోడ్లపైన టెంట్లు వేసుకుని ఆశ్రయం పొందారు.కాగా, ఈ వరదల్లో చిక్కుకుని ఎన్నో అవస్థలు పడుతున్న మొయిరరంగ గ్రామానికి చెందిన మనోజ్ రాజ్‌బొంగ్షి మీడియాతో మాట్లాడుతూ.. 'వరద నీరు ఇంట్లోకి రావడంతో.. మేమంతా కట్టపైన ఉంటున్నాము.

(మిగతా 2లో..)

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

న్యూస్ ఈజ్ రైట్

రూపాయి పెట్టుబడి లేకుండా...

భాగస్వాములు అవ్వండి...

భారతదేశంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా, కొన్ని వర్గాలు,కొన్ని పార్టీల చేతిలో కీలుబొమ్మగా ఉన్న విషయం విధితమే. దీని వలన, 3 ఎస్టేట్స్ అయినటువంటి పార్లమెంట్, ఎగ్జిక్యూటివ్, జ్యూడిషరీ వ్యవస్థలోని తప్పిదాలను ప్రపంచానికి తెలియపరచలేకపోతుంది. మరీ ముఖ్యంగా ఈ దేశం బాగుండాలని కోరుకునే OC లలోని అభ్యుదయ వాదులు , బీసీ, ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్, ముస్లిం,మైనార్టీలు వారి సమస్యలు ప్రభుత్వాలకు తెలియకపోవడం వలన దేశాభివృద్ధిలో బహుజనులు పాలు పంచుకోలేక పోతున్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన విధంగా

"పక్షికి రెక్కలు లేకపోతే ఎగురలేదు, బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు"

అని చెప్పిన దాన్ని స్ఫూర్తిగా తీసుకుని ,ప్రజాపాలన తెలుగు దినపత్రిక ను మండలాల వారీగా పెట్టుబడి లేకుండా 60 % - 40% నిష్పత్తిలో పాట్నర్ షిప్ ఇస్తుంది. మీ మీ ప్రాంతం లో 100 లేదా 50 పేపర్లు చొప్పున తీసుకొని పార్ట్నర్‌గా చేరి మీ ప్రాంతంలో పత్రికాధిపతిగా ఆదాయంతో పాటు ఎనలేని గౌరవాన్ని పొందండి.

వివరాలకు ఈ క్రింది నంబర్లలో సంప్రదించండి.

8886022523,9000621111,9948725373

# ఎపికి పోలీస్ కొత్త బాస్ ఎవరు?

(మొదటి పేజీ తరువాయి)

**16 నెలలుగా ఇన్‌ఛార్జి హోదాలోనే..**

ఏసీబి డీజీగా నియమితులైన కెవి రాజేంద్రనాథ్ రెడ్డి గత 16 నెలలుగా ఇన్‌ఛార్జి డీజీ హోదాలోనే కొనసాగుతున్నారు. రాష్ట్ర డీజీపీ విధులతోపాటు ఏసిబి చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. గత ఏడాది ఫిబ్రవరి 16వ తేదీన ప్రభుత్వం కసిరెడ్డిని డీజీపీగా నియమించింది. అప్పటి వరకు ఇంటిలిజెన్స్ డీజీగా ఉన్న ఆయన్ను అక్కడి నుంచి రిలీవ్ చేసి ఇన్‌ఛార్జి డీజీగా నియమించిన దాదాపు వారం తర్వాత ఏసిబి డీజీగా ఫుల్ ఛార్జి ఇస్తూ జగన్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నిజానికి యుపీఎస్‌సీ ద్వారా నియామకం జరగాలి. నియమితులైన అధికారి కనీసం రెండేళ్ళపాటు పదవిలో కొనసాగాల్సి ఉంటుంది. అయితే ప్రభుత్వం రాజేంద్రనాథ్‌రెడ్డి విషయంలో డీజీపీగా నియమించినప్పటికీ కేంద్రానికి ప్యానెల్ పంపలేదు. దీంతో నిబంధనలకు విరుద్ధంగా ఇన్‌ఛార్జిగా ఎక్కువ కాలం కొనసాగడం కుదరనందున ఆయన పేరు సహా డీజీ ర్యాంకు అధికారుల పేర్లతో జాబితా పంపాలంటూ కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి గతంలో రెండు సార్లు లేఖలు రాసింది. ప్రభుత్వం నుంచి స్పందన లేనందున ఈ ఏడాది జనవరిలో డీఓపీటీ నుంచి మరో లెటర్ వచ్చినట్లు ప్రభుత్వ వర్గాల్లో చర్చ జరిగింది. ఈనేపథ్యంలో రానున్న ఎన్నికల దృష్ట్యా, ప్రస్తుత పరిస్థితుల రీత్యా డీజీపీ నియామకంపై దృష్టి పెట్టిన ప్రభుత్వం తాజాగా 1992 బ్యాచ్‌కు చెందిన కెవి రాజేంద్రనాథ్ రెడ్డి, హరీష్ కుమార్ గుప్తా, పి. సీతారామాంజనేయులుతోపాటు సీనియర్ ఐపీఎస్ అధికారులైన ఏఆర్. అనురాధ (1987), ద్వారకా తిరుమల రావు (1989), మహమ్మద్ హసన్ రజా (1991) ఈ ఐదుగురి పేర్లతో ప్యానల్ పంపినట్లు ఐపీఎస్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

**ఎవరికి ఛాన్స్..?**

కాగా రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్యానల్‌లోని పేర్లను పరిశీలించిన మీదట యుపీఎస్‌సీ ముగ్గురిని ఎంపిక చేసి తిరిగి పంపుతుంది. వారిలో ఒకరిని రాష్ట్ర ప్రభుత్వం డీజీపీగా నియమించుకుంటుంది. ఇన్‌ఛార్జిగా ఉన్న రాజేంద్రనాథ్ రెడ్డి విషయంలో ఇది జరుగకుంటే ఇబ్బందులు తలెత్తే అవకాశం లేకపోలేదని ఒకవేళ ఎన్నికల ఏడాదిలో ప్రభుత్వం ప్రాధాన్యత, సామాజిక, రాజకీయ, ఇతర సమీకరణ నేపథ్యంలో మరో ఆలోచన చేస్తే కనుక ఇంటిలిజెన్స్ చీఫ్ పి సీతారామాంజనేయులు డీజీపీగా నియామకమయ్యేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు ప్రభుత్వ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. 1992 బ్యాచ్‌కు చెందిన పిఎస్సార్‌కు 2026 ఆగష్టు వరకు పదవీ కాలం ఉంది . ఇక సీనియర్ ఐపీఎస్ అధికారి అయిన 1989 బ్యాచ్‌కు చెందిన ఆర్టీసి ఎండి ద్వారకా తిరుమలరావుకు ఛాన్స్ వచ్చే అవకాశం లేకపోలేదని సీనియర్ల అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం పంపిన ప్యానల్‌లో తిరుమలరావు పేరు యుపీఎస్‌సీ తిరిగి పంపే ముగ్గురిలోనూ ఉంటుందని ఆ ముగ్గురిలో తిరుమలరావును ఎంపిక చేసే విషయంలో ఇక రాష్ట్ర ప్రభుత్వ ఇష్టమని అయితే ఆయన అన్ని విధాల అర్హత కలిగిన అధికారిగా చర్చ జరుగుతోంది. ఈయనకు 2025 వరకు పదవీ కాలం ఉంది. తీవ్రంగానే ప్రయత్నిస్తున్నట్లు- ప్రచారం జరుగుతోంది. 92 బ్యాచ్‌కు చెందిన మరో సీనియర్ అధికారి హరీష్ కుమార్ గుప్తాకు 2025 వరకు పదవీ కాలం ఉంది. ఈయన ప్రస్తుతం హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్నారు. 1991 బ్యాచ్‌కు చెందిన హాసన్ రేజా పదవీ కాలం జూలైతో ముగియనుంది. అదేవిధంగా 1987 బ్యాచ్‌కు చెందిన అనురాధకు ఈ ఏడాది సెప్టెంబర్‌లో రిటైర్డ్ అవుతారు. ఈలోగా రాష్ట్ర ప్రభుత్వం ఆమె వైపు మొగ్గు చూపితే పదవీ కాలం పొడిగించే అవకాశం ఉంటుంది.

**డీజీ క్యాడర్ లో ఉన్న అధికారులు..**

స్టేట్ కేడర్‌లోని సీనియర్ ఐపీఎస్ అధికారుల్లో డీజీ హోదా కలిగిన సీనియర్ల జాబితాలో మరి కొందరు అధికారులూ ఉన్నారు. ఏబీ వెంకటేశ్వరరావు ప్రస్తుతం ప్రభుత్వంతో న్యాయపోరాటం చేస్తున్నారు.

ఇక 1990 బ్యాచ్‌కు చెందిన అంజనా సిన్హా, అంజనీ కుమార్ ప్రస్తుతం తెలంగాణాలో కొనసాగుతున్నారు. 1991 బ్యాచ్‌కు చెందిన మాదిరెడ్డి ప్రతాప్ వెయిటింగ్‌లో ఉన్నారు. నళిన్ ప్రభాత్ (1992), ఫైర్ డీజీ పీవీ సునీల్‌కుమార్, అమిత్ గార్గ్ తదితరులు ఉన్నారు. కాగా పీఎస్సార్‌కు అవకాశం వస్తే ఇంటిలిజెన్స్ డీజీగా పీవీ సునీల్‌కుమార్‌ను నియమించే అవకాశం లేకపోలేదని ప్రచారంలో ఉంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఎవరి వైపు మొగ్గు చూపుతుందనేది ఆసక్తికరంగా మారింది.

## బీజేపీపై అందరం కలిసి ఒక కుటుంబంలా పోరాడుతాం: మమతాబెనర్జి

(మొదటి పేజీ తరువాయి)

లాలూ కాళ్లకు నమస్కరించి సోఫాలో ఆసీనులయ్యారు. ఈ సందర్భంగా మమతాబెనర్జితోపాటు ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జి కూడా ఉన్నారు. రేపు విపక్ష పార్టీలన్నీ సమావేశం కానున్న నేపథ్యంలో ఇవాళ జరిగిన వీరి భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. లాలూ కుటుంబంతో మీటింగ్ అనంతరం మాట్లాడిన మమతాబెనర్జి.. బీజేపీని ఓడించి తీరుతామన్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ అంటే తనకు చాలా గౌరవమని చెప్పారు. లాలూజీని, ఆయన సతీమణిని, ఆయన కుమారుడు తేజస్వి యాదవ్ను కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని మమత పేర్కొన్నారు. లాలూజీ చాలా సీనియర్ నాయకుడని, గత కొన్నేళ్లుగా ఆయన జైలు, ఆస్పత్రిలోనే ఎక్కువ రోజులు గడిపారని విచారం వ్యక్తంచేశారు. లాలూజీ ఇప్పటికీ ఫిట్‌గానే ఉన్నారని, బీజేపీతో పోరాడే సత్తా ఆయనలో ఉన్నదని మమత చెప్పారు.

## వరదల్లో చిక్కుకున్న వేలాది మంది ప్రజలు

(మొదటి పేజీ తరువాయి)

వరద నీటితో మా ఇంట్లోని అనేక వస్తువులు దెబ్బతిన్నాయి. ఇప్పటకీ మా ఇంట్లో మోకాళ్లలోతు నీరు ఉంది. నీటిమట్టం పెరగడంతో ఇప్పుడు చాలా సమస్యల్ని ఎదుర్కొంటున్నాము' అని ఆయన అన్నారు. ఇక అదే గ్రామానికి చెందిన జ్యోతిష్ రాజ్‌బంగ్షి మాట్లాడుతూ.. 'ఈ వరదల కారణంగా మా ఇంటి వస్తువులన్నీ పాడైపోయాయి. ఇప్పుడు నేను నా భార్యతో కలిసి కట్టపై నివసిస్తున్నాను. మేము ఇంటి నుంచి ఎలాంటి వస్తువులను తెచ్చులేకపోయాము. దీంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నాము' అని ఆయన అన్నారు. ఇక ఈ జిల్లాలో దాదాపు 310 హెక్టార్ల పంట పొలాలు వరద నీటిలో మునిగాయి. గడచిన 24 గంటల్లో ఈ వరదనీటికి రెండు కరకట్టలు, 15 రోడ్లు, రెండు బ్రిడ్జిలు, కల్వర్టలు దెబ్బతిన్నాయి. అస్సాంతోపాటు, పొరుగు రాష్ట్రాలు, దేశమైన భూటాన్‌లో కురిసిన భారీ వర్షాల కారణంగా అనేక నదులు ప్రమాదస్థాయి నీటిమట్టాలు పెరిగి చాలా ప్రాంతాలు వరద నీటిలో మునిగిపోయాయి అని అస్సాం స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌డిఎంఎ) నివేదిక పేర్కొంది. ఎస్‌డిఎంఎ నివేదిక ప్రకారం నల్బరీ జిల్లాలోనే అత్యధికంగా 44,707 మంది వరద ప్రభావానికి గురయ్యారు. అలాగే బక్షా జిల్లాలో 26,571 మంది, లఖింపూర్ 25,096 మంది, తముల్‌పూర్ జిల్లాలో 15,610 మంది, బార్పేట జిల్లాలో 3,840 మంది ప్రజలు వరదల్లో చిక్కుకున్నారు. వరదల్లో చిక్కుకున్నవారిని రక్షించేందుకు ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి.

## ముద్రగడ లేఖ... వంద అనుమానాలు



కాకినాడ, జూన్ 22, :పవన్ కళ్యాణ్ తూర్పుగోదావరి జిల్లా పర్యటన కాపు ఓట్లను సంఘటితం చేస్తోందో, చీలుస్తోందో అర్థం కావడం లేదు. గత ఐదు రోజుల నుంచి జరుగుతున్న పవన్ వారాహి పర్యటనలో పవన్ లాంగ్వేజ్, బాడీ లాంగ్వేజ్ చర్చనీయాంశం అవుతున్నాయి. జనసేనాని భాష పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ముద్రగడ పద్మనాభం నిన్న ఒక బహిరంగ లేఖ రాసిన సంగతి తెలిసిందే. ఈ లేఖలో ముద్రగడ పవన్ భాష ను ఆక్షేపించారు. 'కింద కూర్చోబెడతా, గుండు కొట్టిస్తా'లాంటి మాటలు నాయకుడు వాడాల్సిన మాటలు కాదని ముద్రగడ హితవు పలికారు. దశాబ్దాల పాటు కాపుల హక్కుల కోసం పోరాడుతున్న నాయకుడిగా ముద్రగడకు గోదావరి జిల్లాల్లో మంచి పేరు ఉంది. ఆంధ్రాలో రాజకీయం వేడెక్కుతున్న వేళ ఆయన విడుదల చేసిన బహిరంగ లేఖ ఆంధ్రప్రదేశ్ లో కొత్త వివాదానికి తెర తీసింది. ఆంధ్ర రాజకీయమంతా ముద్రగడ బహిరంగ లేఖ చుట్టూనే తిరిగింది. సీనియర్ కాపు నాయకుడు, మాజీ మంత్రి చేగొండి హరి రామ జోగయ్య ముద్రగడ లేఖ పై మండిపడ్డారు. 'తనకు అధికారం ఇవ్వాలని ఒకవేళ తాను బాగా పనిచేయలేక పోతే రెండేళ్లలోనే పదవి నుంచి దిగిపోతాన'ని అన్న పవన్ మాటలపై ఆంధ్ర ప్రదేశ్ లోని కాపు సామాజిక వర్గం సంతృప్తి ప్రకటించిందని ఆయన చెప్పారు. ముద్రగడ గతంలో కాపుల కోసం ఉద్యమాలు చేశారని అనుకున్నానని, కానీ అవి రాజకీయ లబ్ధి కోసం చేశారని ఇప్పుడు అర్థమవుతోందని హరి రామజోగయ్య విమర్శించారు. ఇలా పవన్ వైఖరిని ఆయన సమర్థించారు. అయితే పవన్ భాషపై ఎలాంటి ప్రస్తావన లేకపోవడం విశేషంముద్రగడ లేఖని సమర్థిస్తున్న కాపు నాయకులు కూడా ఉన్నారు. ఈ లేఖపై కొంతమంది నాయకులు ఉలిక్కిపడడం ఆశ్చర్యంగా ఉందని కాపు సమాఖ్య జాతీయ అధ్యక్షుడు నరహరిశెట్టి శ్రీహరి పేర్కొన్నారు. రాష్ట్రంలో వంగవీటి మోహన రంగా తర్వాత ఆ స్థాయిలో కాపుల సంక్షేమం కోసం పాటుపడిన వ్యక్తి ముద్రగడ అని శ్రీహరి కితాబిచ్చారు. పవన్ మంచి కోరుతూ ముద్రగడ లేఖ రాశారని, దానిని గ్రహించకుండా కొంతమంది సరిగ్గా లేదని ఆయన పరోక్షంగా హరి రామ జోగయ్యని విమర్శించారు. ఈ కాపు రాజకీయాన్ని తెలుగు దేశం పార్టీ మౌనంగా పరిశీలిస్తోంది. గతంలో ఇలాంటి పరిస్థితి ఎదురైతే ఆ పార్టీలోని కాపు నేతలు పవన్ కి మద్దతుగా మాట్లాడేవారు. ఇప్పుడు వారెవరూ స్పందించక పోవడం విశేషం.

## పార్టీ నేతలకు టీడీపీ అధిష్టానం హెచ్చరిక..

(మొదటి పేజీ తరువాయి)

దీంతో పార్టీ నేతలు ఇప్పుడు ఎక్కడి వారు అక్కడే సర్దుకుని కార్యక్రమాల నిర్వాహణకు సిద్ధమవుతున్నారు. పార్టీ కార్యక్రమాల నిర్వాహణలో అంటిముట్టనట్టుగా వ్యవహరిస్తున్న పార్టీ నేతలు చంద్రబాబు సీరియస్ వార్నింగ్ లతో మళ్ళీ నియోజకవర్గాల్లో బిజీ అయ్యే పనిలో ఉన్నారు. ఇంకొకవైపు రానున్న ఎన్నికల్లో 175 స్థానాల్లో విజయమే లక్ష్యంగా పని చేయాలని చంద్రబాబు నేతలకు స్పష్టం చేయటం కూడా ఇప్పుడు చర్చకు దారితీసింది. పొత్తులపై క్లారిటీ వస్తుందని నేతలు భావిస్తున్న సమయంలో విరుద్ధమైన ప్రకటన రావడం వారిని షాక్ కు గురిచేసింది .అధినేత ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో తెలియక నేతలు తికమక పడుతున్నారు.

**ద్వితీయ శ్రేణి నాయకత్వంపై అధిష్టానం చూపు..**

పార్టీ నేతల పనితీరుపై కొంత అసంతృప్తితో ఉన్న టీడీపీ అధిష్టానం ద్వితీయ శ్రేణి నాయకత్వంపై ఫోకస్ పెట్టింది. పని తీరు సరిగ్గా లేని నేతలను పక్కకు పెట్టి ద్వితీయ శ్రేణి నేతలకు అక్కడ అవకాశం కల్పించాలన్న యోచనలో చంద్రబాబు ఉన్నారు. అలాగే అనేక నియోజకవర్గాలో టిక్కెట్ల కోసం భారీగా దరఖాస్తులు అధిష్టానానికి అందుతున్నాయి. పార్టీ కార్యక్రమాల నిర్వాహణ , ఇతర అంశాల్లో పనితీరు మెరుగుపరుచుకోని నేతలకు ఉద్వాసన పలికి ఆయా స్థానాల్లో కొత్త వారికి ,ఆశావహులకు అవకాశం కల్పించాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఇదే సమయంలో వర్గ విభేధాలు, అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న నేతలపై కూడా ఆయన సీరియస్ గా ఉన్నారు. ఇప్పటికే వారిని తన వద్దకు పిలిపించుకుని కఠినమైన హెచ్చరికలు చేశారు. ఇప్పుడు పార్టీ ప్రకటించిన భవిష్యత్ కు గ్యారెంటీ మినీమ్యానిఫె స్టో చైత న్య యాత్రలు సాగుతున్న తీరును అధిష్టానం పూర్తి స్థాయిలో గమనిస్తోంది. ఈ కార్యక్రమంలో సైతం వెనుకబడిన తెలుగుతమ్ముళ్ళను ఆయా నియోజకవర్గాల నుంచి పక్కకు పెట్టి కొత్త వారికి బాధ్యతలు అప్పగించాలన్న నిర్ణయానికి అధిష్టానం వచ్చింది. ఈ నేపథ్యంలో ఎంత మంది నేతలు తమ పని తీరును మెరుగుపర్చుకుని అధిష్టానం ఆగ్రహానికి గురి కాకుండా తమ పదవులు, టిక్కెట్లను కాపాడుకుంటారో వేచి చూడాల్సిందే ..

## 18 మంది ఎమ్మెల్యేలు ఎవరు..?

విజయవాడ, జూన్ 22, :ఎన్నికలకు కౌంట్‌డౌన్ మొదలైంది ఇక తొమ్మిదినెలలే సమయం ఉంది. మరోసారి టార్గెట్ గుర్తు చేసి మరీ ఎమ్మెల్యేలకు క్లాస్ పీకారు సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి. 175 సీట్లు గెలవాల్సిందే అంటున్న సీఎం 18 మంది ఎమ్మెల్యేల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అక్టోబర్ వరకూ గడువు ఇచ్చి మరీ పనితీరు మెరుగుపరుచుకోవాలన్నారు. బాగుంటే సరే? లేదంటే ఇంటికే అని వార్నింగ్ కూడా ఇచ్చారు. గ్రాఫ్ లేకపోతే మీకే కాదు పార్టీక్కూడా నష్టమే అంటూ సీరియస్ అయ్యారు అ౬. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు కార్యక్రమం అంత్యంత కీలకం అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్. మీ పనితీరు బాగోలేని పక్షంలో టిక్కెట్లు ఇవ్వను.... చివరిలో మీరు నన్ను బాధ్యుడిని చేయవద్దని ఎమ్మెల్యేలకు జగన్ స్పష్టం చేశారు. కొన్ని మీడియా సంస్థలు మనకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాయని ఇందుకు దీటుగా సోషల్ మీడియాను ఉపయోగించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా మనం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాను ఉపయోగించుకొని అబద్దాలు, విషప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అలాగే రెండు రోజుల్లో ప్రారంభం కానున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అందరూ ఛాలెంజ్‌గా తీసుకోవాలని సూచించారు. ప్రతీ సచివాలయానికి ఎమ్మెల్యే, అధికారులు వెళ్లి కూర్చొని ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్నారు. వారు అడిగిన ప్రతీ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేలకు స్పష్టం చేశారు. జనం అడిగిన సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని ఎమ్మెల్యేలకు సూచించారు. అధికారులు కూడా వాటిని పరిష్కరించాలని సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. జఅఖ వర్క్‌షాపులో సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో డపగడపకూ కార్యక్రమం అత్యంత కీలకం అన్నారు. ఇది అందరికీ చాలా ఉపయోగపడే కార్యక్రమం అన్నారు. దీని ద్వారా పనితీరు బాగుంటే ఎమ్మెల్యేలను కొనసాగిస్తామని, గ్రాఫ్ బాగోలేకపోతే అలాంటి వారిని కొనసాగించడం కుదరదని సీఎం జగన్ తేల్చి చెప్పారు. అలాంటి వారిని కొనసాగించడం వల్ల వాళ్లకీ నష్టం, పార్టీకీ కూడా నష్టం వాటిల్లితుందని సీఎం జగన్ చెప్పారు. గడపగడపకూ కార్యక్రమం వల్ల గ్రాఫ్ పెరుగుతుందన్నారు. అలా జరగకపోతే.. మార్చక తప్పని పరిస్థితి వస్తుందని చెప్పారు. సర్వేలో ఆయా ఎమ్మెల్యేల గ్రాఫ్ అనుకూలంగా లేకపోతే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వలేమని స్పష్టం చేశారు. కొన్నికోట్ల మంది మనపై ఆధారపడి ఉన్నారని సీఎం జగన్ స్పష్టం చేశారు. గడగడపకు సర్వే ఆధారంగా కోట్ల మంది పేదవాళ్లకు మంచి జరుగుతుందన్నారు. కొంతమంది ఎమ్మెల్యేలు పనితీరు బాగోలేకపోతే? కొనసాగించడం వల్ల వాళ్లకీ నష్టం, పార్టీకీ కూడా నష్టమే అన్నారు. అంతేకాదు..కోట్లమంది పేదలకు కూడా నష్టం జరుగుతుందన్నారు. సర్వే చేసినప్పుడు మీమీ గ్రాఫ్‌లు బలంగా ఉండాలి. దీనికోసం గడపగడపకూ కార్యక్రమం ఉపయోగపడుతుంది. ప్రజలకు చేరువుగా ఉండడానికి గడగడపకు బాగా ఉపయోగపడుతుందన్నారు. దీనివల్ల మీ గ్రాఫ్ పెరగుతుంది. ఇంతకుముందున్నా.. బ్రహ్మాండమైన మెజార్టీలు తిరిగి మనకే రావాలన్నారు సీఎం జగన్. అందుకే గడపగడపకూ కార్యక్రమాన్ని మనం సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. తీవ్రమైన ఎండల వల్ల కొన్ని ఇబ్బందులున్నాయన్న విషయం వాస్తవే అన్నారు సీఎం జగన్. ఇకమీదట గడపగడపకూ కార్యక్రమం ముమ్మరం కావాలన్నారు. సర్వేలు అనుకూలంగా లేకపోతే, టిక్కెట్లు ఇవ్వకపోతే.. నన్ను బాధ్యుడ్ని చేయెుద్దని సూచించారు. రాజకీయాలను సీరియస్‌గా తీసుకోవాలని, గడపగడపకూ కార్యక్రమాన్ని కూడా అంతే సీరియస్‌గా తీసుకోవాలన్నారు. వచ్చే 9 నెలలు అత్యంత కీలకంకానున్నాయని చెప్పారు. మనం ఖచ్చితంగా గెలవాలి.. 175కి 175 సీట్లు రావాలంటూ పార్టీ శ్రేణులకు సీఎం జగన్ పిలుపునిచ్చారు.

## పవన్ కామెంట్స్ తో ప్రకంపనలు



విజయవాడ, జూన్ 22, :వారాహి యాత్ర మొదలైనప్పటి నుంచి జనసేనాని పవన్ కళ్యాణ్ తన పవర్ ఫుల్ వ్యాఖ్యలతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నారు. ముఖ్యంగా కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిపై ఆయన విరుచుకుపడిన తీరు, వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే బదులివ్వడం, దానికి కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం స్పందించడం అన్నీ ఆసక్తికరంగా మారాయి. పదునైన వ్యాఖ్యలతో ఊపు మీదున్న జనసేనాని పవన్ ఈసారి కాకినాడ నుంచి పోటీ చేసే ఆలోచనలో ఉన్నారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇక ద్వారంపూడి కూడా తనపై కాకినాడ నుంచి పోటీ చేయాలని సవాల్ విసిరారు. పవన్ కళ్యాణ్ గతంలో తన ఎన్నికల అరంగేట్రంలో రెండు నియోజకవర్గాల నుండి వైజాగ్‌లోని గాజువాక, భీమవరం నుండి కూడా పోటీ చేసి విఫలమయ్యారు. ంశ్రీబనీ తన ఓటమి కోసం రాజకీయ ప్రత్యర్థులు దాదాపు రూ.200 కోట్లు ఖర్చు చేశారని ఆయన ఇప్పుడు ఆరోపించారు. ఇక ఇప్పుడు వైజాగ్ పైనే ఎక్కువ ఫోకస్ పెట్టడంతో గత రెండు నియోజక వర్గాలను పవన్ టచ్ చేయకపోవచ్చు అని పలువురు అనుకుంటున్నారు. ఇదే విషయం గురించి ప్రశ్నించినప్పుడు.. పవన్ ఒక ప్రముఖ దినపత్రికతో ఇలా అన్నారు. "నేను ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి మరికొంత సమయం తీసుకుంటాను, నేను ఇంకా ఏ నిర్ణయం తీసుకుంటాను" అని అన్నారు. ఎన్నికలకు ఏడాది కంటే తక్కువ సమయం ఉన్నందున, ఖచ్చితంగా నటుడు, రాజకీయ నాయకుడైన పవన్ వీలైనంత త్వరగా తాను పోటీ చేసే నియోజకవర్గాన్ని ప్రకటించాల్సి ఉంటుంది. వచ్చేదే లే అంటున్న పార్టీలు చివరి వరకు పోటీ చేసే నియోజకవర్గం పేరు చెప్పకపోతే మళ్లీ మరో ఓటమి ఖాయమనే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. నారా చంద్రబాబు నాయుడికి కుప్పం ఎలా ఉందో, వైఎస్ జగన్ పులివెందుల నుంచి ఎలా పోటీ చేస్తారో అలాగే ఆంధ్రప్రదేశ్‌లో పవన్ కళ్యాణ్‌కు సొంత నియోజకవర్గం ఉండాలని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కాబట్టి అతను ఒక దానికి కట్టుబడి ఉండాల్సి ఉంటుంది. గాజువాక, భీమవరం, కాకినాడ టౌన్‌లలో కాపు ఓటర్లు మెజారిటీ ఉన్నారు. అయితే కాపు సెంటిమెంట్ గతసారి పవన్ కళ్యాణ్‌కు ఉపయోగపడలేదు. కాబట్టి ఈ కులాల లెక్కల కంటే తటస్థ ఓటర్లు ఉన్న నియోజకవర్గాన్ని ఎంచుకోవడం పవన్‌కు మంచిదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## భక్తులకు కూర్మావతారంగా శ్రీజగన్నాథుడి దర్శనం

ఏలూరు :ద్వారకాతిరుమలలో కూర్మావతారంగా శ్రీజగన్నాథస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. పురాతన ఆలయమై, శ్రీవారి ప్రధాన ఆలయానికి దత్తత దేవాలయమైన ఈ ఆలయంలో జగన్నాథ రథోత్సవాలను పురస్కరించుకుని స్వామివారు రోజుకో అలంకారంలో భక్తజనులను కటాక్షిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం శంఖు, చక్రాలను ధరించి గదాదారియై అభయహస్తాన్ని ప్రసాదిస్తున్న అలంకారంలో ఉన్న జగన్నాథుని పలువురు భక్తులు దర్శించుకున్నారు.

# కరెంట్ బిల్లులతో ప్రజలకు షాక్



తిరుపతి జిల్లా, పాకాల మండలం, ప్రజాపాలన న్యూస్: రాజకీయ అవినీతి పరులు, కార్పొరేట్లు, పాలకులు కొమ్మక్కైపోయాయి రెండు, మూడు రూపాయలు కొనవలసిన విద్యుత్ ని బహిరంగ మార్కెట్లో 10 నుండి 20 రూపాయలకు కొంటున్నారని ఇందులో భారీ ఎత్తున అవినీతి చోటు చేసుకుందని, రానున్న రోజుల్లో స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రతి ఇంటికి, ప్రతి షాప్ కి మరో ముప్పు ఉందని, వేసవి మండిపోతున్న విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడుతున్నారని, ఈనెల విద్యుత్ బిల్లులు చూడగానే షాక్ కొట్టిందని, పెరిగిన బిల్లులతో జనం గగ్గోలు పెడుతున్నారని, విద్యుత్ వాడకం పెరగటం కాదని, ప్రభుత్వం ఒకేసారి సర్దుబాటు చార్జీల పేరుతో మూడు పోట్లు పొడిచిందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కయి ప్రజలకు షాక్ ఇస్తున్నాయని, సిపిఎం నేత ఇ.మధుసూదన్ రావు గురువారం పాకాలలో కరపత్రాలు విడుదల చేస్తూ ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా దళిత బహుజన న్యాయ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు వి ద్వారక బాబు మాట్లాడుతూ గత సంవత్సరం కరెంటు చార్జీలు పెంచి 1400 కోట్ల రూపాయల భారం మోపిందని, స్లాబులు మార్చేశారని, ప్రజల కల్లు కప్పి గత పది ఏళ్ల నుంచి వాడుకున్న కరెంటుకు బిల్లులు కట్టినా మళ్లీ సర్దుబాటు చార్జీల పేరుతో జనం నెత్తిన తాజాగా 6 వేల కోట్ల రూపాయల భారం వేశారని, నాలుగేళ్లలో 25 వేల కోట్ల రూపాయలు ప్రజల నెత్తిన మోపారని, ఈనెల బిల్లులో 2014 సంవత్సరంలో వాడుకున్న కరెంటుకు మళ్ళీ యూనిట్ 20 పైసలు, 2021 మే నెలలో వాడిన విద్యుత్ యూనిట్ కు 20 పైసలు, 2023 ఏప్రిల్ నెలలో ఉపయోగించిన కరెంటుకు యూనిట్ కు 40 పైసలు కలిపి మొత్తం యూనిట్ కు 80 పైసలు చొప్పున జనం నెత్తిన బండ వేశారని వాపోయారు. ఈ కార్యక్రమంలో కెవి పి ఎస్ మండల కార్యదర్శి నరేంద్రబాబు మండల ఉపాధ్యక్షులు హరి ప్రకాష్, దళిత బహుజన న్యాయ సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రవి కమిటీ మెంబర్లు వరాలు, రాజేంద్ర, రైతు నాయకులు విజయకుమార్, జాన్సన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యా విధానంపై మేరీస్ స్టెల్లాలో అవగాహన సదస్సు

విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి :నూతన విద్యా విధానం2023 ద్వారా విద్యా రంగం లో వచ్చిన మార్పులు మరియు సంస్కరణలు ,నాలుగు సంవత్సరాల డిగ్రీ కోర్స్, సింగిల్ మజిర్ కోర్స్ ల పై మేరీస్ స్టెల్లా కళాశాలలో అవగాహన సదస్సును శుక్రవారం11 గంటలకు ఆడిటోరియం లో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ దే. సే. జసింత క్వాద్రస్ ఒక ప్రకటన లో తెలిపారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి విధానాలు మరియు సూచన లకు అనుగుణంగా నాలుగు సంవత్సరాల డిగ్రీ సింగిల్ మేజర్ కోర్సు గురించి విద్యా రంగంలో నిపుణులైన ప్రముఖుల చేత విద్యార్థినుల కోసం సదస్సు ఏర్పాటు చేశామని నగరం లోని అందరూ విద్యార్థినుల వారి తల్లి తండ్రులు ఈ ప్రోగ్రామ్ కి హాజరు కావచ్చు అని ఆమె తెలిపారు ఈ విద్యా సంవత్సరం నుండి అనేక సింగిల్ మేజర్ ప్రోగ్రాం ల ప్రయోజనాలు తదితర అంశాలపై నిపుణులు సందేహాలు నివృతి చేస్తారని ఆమె తెలిపారు.

## అఖిల భారత స్కూల్ క్విజ్ పోటీల్లో ఒప్పిచర్ల విద్యార్థుల ప్రతిభ



కారంపూడి.. జూన్22...ప్రజాపాలన... ప్రతినిధి :కారంపూడి,దుర్గి రెండు మండలాల స్థాయి లో రిజర్వ్ బ్యాంకు అఫ్ ఇండియా వారు నిర్వహించిన అఖిల భారత స్కూల్ క్విజ్ - 2023 పోటీల్లో కారంపూడి మండలం ఒప్పిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన పదవ తరగతి చదువుతున్న బోల్నేడి హరిప్రియ , బేతపూడి మనోజ్ఞ లు ప్రథమ స్థానంలో నిలిచి ఐదు వేల రూపాయల నగదు భాహుమానం పొందారని జిల్లా స్థాయి జరిగే క్విజ్ పోటీల్లో కూడా పాల్గొంటారని పాఠశాల ఇన్చార్జ్ సులక్షణ తెలిపారు.పాఠశాలలో విద్యార్థుల కు జరిన అభినందన సభలో ఉపాధ్యాయులు లక్ష్మీ ప్రసన్న,అషా, నిర్మల,రమాదేవి, దుర్గా దేవి, వెంకాయమ్మ, ప్రీతి,హనుమంతు రావు, అంజిరెడ్డి,కిరణ్ కుమారి ,చిన్న రత్తయ్య, సంధ్యా రాణి, రాజ్ కుమార్ లు మరియు గ్రామ పెద్దలు పాల్గొని విద్యార్థిని, విద్యార్థుల ను ప్రసంచి అభినందనలు తెలియజేశారు.

## కౌలు రైతులు సి సి ఆర్ సి పొందాలి డిబిఆర్సీ రీజినల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప



పల్నాడు జిల్లా. సత్తెనపల్లి. జూన్ 22. (ప్రజా పాలన ప్రతినిధి): దళిత బహుజన రిసోర్స్ సెంటర్ వారి ఆధ్వర్యంలో కౌలు రైతుల ప్రచార ఉద్యమం జొన్నలగడ్డ మరియు ములకలూరు గ్రామాల్లో నిర్వహించడం జరిగిందనీ డి.బి.ఆర్సి నరసరావుపేట ఏరియా కోఆర్డినేటర్ వేణు అన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ గుంటూరు మరియు పల్నాడు జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ కౌలు రైతులు సి.సి.ఆర్సి కార్డులు పొందటం ద్వారా రైతు భరోసా కేంద్రం నుంచి ఇన్పుట్ సబ్సిడీ విత్తనాలు,ఎరువులు మరియు బ్యాంక్ రుణాలు కూడా పొందటానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తూ కౌలు రైతులు వారు వేసిన పంటలను ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలనరు. ఎస్సీ,ఎస్టీ కాలనీలో ఉన్న కౌలు రైతులు సిసిఆర్సి కార్డుల పైన అవగాహన పొందేందుకు వారి వాడల్లో ప్రచార సాధనం,కరపత్రాలు మరియు గ్రామ సమావేశాలు ద్వారా తెలియజేయడం జరిగినది,ఈ ప్రచార కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రామ సీత,మహిళా పోలీస్ శాంభవి, ఎం.ఎల్.ఓ వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ గ్రామ సర్పంచ్ కొందా చిన్న మరియు గ్రామంలో ఉన్న ఎస్సీ ఎస్టీ కౌలు రైతులు మరియు వాలంటీర్స్ పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి లో చేరికలు కండువా కప్పి ఆహ్వానించిన నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్



జగ్గయ్యపేట జూన్ 22 ప్రజా పాలన ప్రతినిధి రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షే మ పాలనకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీనివీడి వైసిపిలోకి చేరికలు జరుగుతున్నాయని పార్టీ నాయ కులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు ప ట్టణంలోని ఆయన స్వగృహంలో 16వ వార్డు చెరువు బజారుకు చెందిన తాళ్లూరు శివ ప్రతిపక్ష టిడిపిని వీ డి అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారువీరికి సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ కండువా కప్పి పార్టీలో కి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సి లర్ తన్నీరు నాగేంద్ర,స్థానిక నాయకులు సుబ్బారా వు, తాళ్లూరు వెంకటేశ్వర్లు, చింతల కోటేశ్వరరా వు, తాళ్లూరు పుల్లయ్య,ఓర్సు చిన్న, తాళ్లూరు సతీష్, త దితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల బుక్ లెట్ లను అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



వీరులపాడు జూన్ 22 ప్రజా పాలన ప్రతినిధి: మండ లంలోని బోడవాడ గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్ లెట్ లను శాసనసభ్యులు డాక్టర్ మొం డితోక జగన్ మోహన్ రావు ప్రజలకు అందజేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృ ద్ధి పథంలో నడిపే సత్తా కేవలం ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి మాత్రమే ఉందని, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి.. ప్రజా సంక్షేమమే వైయస్ ఆర్ సిపి ప్రభుత్వ ధ్యేయమన్నారు. సంక్షేమ పాలన సాగిస్తు న్నా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు ప్రజలందరూ మ ద్దతుగా నిలబడాలని కోరారు. అందరూ బాగుండా ల న్నదే సీఎం జగనన్న అభిమతమని, ఆయన దానికో సం అహోర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. అర్హతే ప్రా మాణికంగా కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతం గా ప్రతి ఇంటికి లబ్ధి చేకూరేలా పథకాలు రూపొందిం చి అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఏవైనా సమ స్యలున్నా.. అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అంద కపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మి ముత్తారెడ్డి, జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య, మండల కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బే గం, వైస్ ఎంపీపీ ఆదాం, గ్రామ సర్పంచ్ శీలం సంధ్య, శీలం భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ యాదాల సుజాత, మా జీ సర్పంచ్ దాసు తదితరులు పాల్గొన్నారు

## దారిదోపిడి కేసులో ముద్దాయిలు అరెస్ట్: నరసరావుపేట డిఎస్పి కె.వి. మహేష్



పల్నాడు జిల్లా,నరసరావుపేట.. జూన్ 22 ( ప్రజా పాలన ప్రతినిధి) ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని నరసరావుపేట డిఎస్పి కె.వి. మహేష్ అన్నారు. గురువారం నరసరావుపేటలోని డిఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఉప్పలపాడు వద్ద హైవేపై దారి కాచి దాడి చేస్తూ బైకులు చోరీ చేస్తున్న కేసుని చెందించిన పోలీసులు.. గురువారం అరెస్ట్ చేసిన రూరల్ పోలీసులు. ఈ సందర్భంగా నరసరావుపేట డిఎస్పి మహేష్ మాట్లాడుతూ నరసరావుపేటకి చెందిన పవన్ ,మహేష్, వెంకటేశ్వర్లు ముగ్గురు దొంగలు,వారికి సహకరించిన శ్రీనివాసరావు అరెస్ట్ చేసి వారి నుండి రెండు బైకులు 26500 నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ముద్దాయిలు వినుకొండ రోడ్ లోని ఎ ఎం రెడ్డి కాలేజీ సమీపంలో రాత్రి సమయాల్లో ప్రయాణించే వారిని అడ్డగించి వారిని కొట్టి డబ్బులు తీసుకుంటున్నారని తెలిపారు. గతంలో బత్తుల మహేష్ రొంపిచర్ల మండల పీ ఎస్ లో 307 ముద్దాయని తెలిపారు ఈనెల 19వ తారీఖున ఉప్పలపాడు కు చెందిన నూ సం వెంకటేశ్వర్ రెడ్డిని ఆపి అతనిపై దాడి చేసి అతని వద్ద నుంచి 26,500 మోటార్ సైకిల్ ను తీసుకొని పరారయ్యారని తెలిపారు. పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఆదేశాల మేరకు టూ టౌన్ సీఐ భక్తవత్సల రెడ్డి ఎస్సైలను స్పెషల్ టీం ఏర్పాటు చేసి మొత్తం 1, 90, 000 రూపాయలు రికవరీ చేసినట్లు తెలిపారు. బజాజ్ ప్లాటినా మోటార్ సైకిల్ , హెూండా షైన్ మోటార్ సైకిల్ ను ,26500 ను రికవరీ చేసినట్లు తెలిపారు. ముద్దా లను కోర్టుకు హాజరపరిచారు. ఈ కేసులో దర్యాప్తునందు ప్రతిభ చూపించిన సిబ్బందిని పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సి ఐ భక్తవత్సల రెడ్డి, రూరల్ ఎస్సై నాగిరెడ్డి, హజరత్త య్య పాల్గొన్నారు.

## గుదిబండగా మారిన గ్యాస్ బండ: మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట జూన్ 22 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణంలో 12 వ వార్డు విద్యా నగర్ లో భవిష్యత్తు గ్యా రెంటీ కార్యక్రమంలో శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పాల్గొ న్నారుఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూఈ ప్రభుత్వంలో గ్యాస్ బండ పేదలపాలిట గుదిబండగా మారిందని ఆయన ఎద్దేవా చేశారుజగన్ మోహన్ రె డ్డి ప్రభుత్వం వచ్చాక దీపం పథకం పూర్తిగా ఆటకె క్కిందన్నారు చంద్రబాబునాయుడు మహానాడు మే నిఫెస్టోలో ప్రతికుటుంబానికి సంవత్సరానికి3గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించారన్నారు. చదువుకునే పిల్లలు ఎంతమందిఉంటే, అందరికీ ఒ క్కొక్కరికి సంవత్సరానికి రూ. 15వేలు ఇస్తానని చెప్పి న జగన్.ముఖ్యమంత్రి అయ్యాక అందుకు విరుద్ధం గా ప్రవర్తించి,ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, మై నేని రాధాకృష్ణ, మల్లెల కనకరాజు, దేవనబోయిన బా ల తదితరులు పాల్గొన్నారు

## డిపిఓ జయచంద్ర కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మె ల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ జూన్ 22 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణం లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాస నసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు గారిని, శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ని జిల్లా పంచాయతీ అధికారిగా నూ తనంగా బాధ్యతలు చేపట్టిన తిరువీధుల సాయినాథ్ జయచంద్ర (గాంధీ) మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారుఈ సందర్భంగా డిపిఓ జయ చంద్ర కు శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు. అ నంతరం వారు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు వచ్చే లా పని చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు


మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

మీ వార్తకు మీరే యజమాని..!

ప్రస్తుతం తెలుగు రాష్టాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :
1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం.
రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

శుక్రవారం 23, జూన్ 2023

# జగన్ రక్షణ కోసమే 'సురక్ష'!

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రోజుకో వేషం, పూటకో మోసం చేస్తున్నారు. ప్రతి సామాన్యుడి ముఖంలో చిరునవ్వు చూడటానికి జగనన్న సురక్ష పేరుతో రేపటి నుంచి కొత్త కార్యక్రమాన్ని ఎంతో ఆర్భాటంగా ప్రకటించారు. ఇంతకు ముందు గడప గడపకు వైసీపీ, మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నకు చెబుదాం అంటూ పలు కార్యక్రమాలను ప్రారంభించారు. వీటి నుంచి ఆశించిన ఫలితాలు రాలేదు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలకు ఏం ఉద్ధరించారు అంటూ నిలదీతలు ఎదురయ్యాయి. మా ఇంటికి రావద్దు, మీ పథకాలకు, మీకో నమస్కారం అంటూ ప్రజలు ఛీకొట్టారు. వారి ప్రశ్నలకు సమాధానం చెప్పలేక మంత్రులు, ఎమ్మెల్యేలు పారిపోయారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తుండటంతో మరో మోసానికి సిద్ధమయ్యారు.ప్రజల తలరాతలు మారుస్తానని ఎన్నో ఆశలు కల్పించి అధికారంలోకి వచ్చిన జగన్ పరిపాలనపై ప్రజలకు భ్రమలు తొలగిపోయాయి. పరిపాలన చేతకావడం లేదని నిరూపణ అయింది. అభివృద్ధిని పట్టించుకోకుండా కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలతో పబ్బం గడుపుకొంటున్నారు. నాలుగేళ్లుగా నిరంకుశ, ఫాసిస్టు పాలన సాగించి అన్ని వర్గాల ప్రజల ఆగ్రహానికి గురి అయ్యారు. ప్రజలకు వర్తమానంలోనే కాదు, భవిష్యత్‌ని కూడా అగమ్యగోచరంగా మార్చి, రాష్ట్రాన్ని నాశనం చేశారు.మీ అరాచక పాలనలో సామాన్యుడి ముఖంలో చిరునవ్వు కూడానా? సామాన్యులను సమిధలను చేసింది మీ పాలనలో కాదా? పార్టీని, ప్రభుత్వాన్ని సురక్షితంగా ఉంచడానికే తప్ప, ప్రజలను సురక్షితంగా ఉంచడానికి కాదు. జగమే మాయ–జగనే మాయలా ఉంది. ఇది తెలుసుకుని ప్రజలు తిరగబడుతుండటంతో ప్రభుత్వ అధికారులను, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లను రక్షణగా పెట్టుకుని జనంలోకి వెళ్లాలనుకుంటున్నారు. ఒక్క ఛాన్స్ అంటూ ప్రజల వద్ద ప్రాధేయపడి అరచేతిలో వైకుంఠాన్ని చూపించారు. దీంతో ప్రజలు సంబరపడిపోయి జగన్‌రెడ్డికి 151 సీట్లు ఇచ్చారు. బాదుడే బాదుడంటూ గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించి ఇప్పుడు ప్రజలకు నిజమైన బాదుడుని రుచి చూపిస్తున్నారు. అడుగడుగునా మోసపోతున్నామనే వాస్తవాన్ని ప్రజలు గ్రహించారు. దీంతో ముఖ్యమంత్రి పరదాల చాటున దాక్కుంటూ తప్పించుకు తిరుగుతున్నారు. ప్రశాంతంగా ఉండే విశాఖ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. రాజధాని అయితే రాలేదు కానీ రౌడీ రాజ్యం వచ్చింది. సాక్షాత్తూ అధికార పార్టీ పార్లమెంట్ సభ్యుడి కుటుంబాన్ని అరాచక శక్తులు కిడ్నాప్ చేశాయి. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా విశాఖలో ఉన్న రోజే కిడ్నాప్‌కు పథక రచన జరిగింది. గతంలో మరో ఎంపీ రఘురామ కృష్ణంరాజును పోలీసులు కిడ్నాప్ చేసి కొట్టారు. పార్లమెంట్ సభ్యులకే రక్షణ లేకుండా పోయింది. సొంత పార్టీ ఎంపీనే పొరుగు రాష్ట్రానికి వెళ్లి వ్యాపారం చేసుకుంటానని చెప్పడం దేనికి సంకేతం? పార్లమెంట్ సభ్యులకే రక్షణ లేక పారిపోతుంటే సామాన్య ప్రజలను ఏ విధంగా సురక్షితంగా ఉంచుతారు? ఇప్పటివరకు ముఖ్యమంత్రి దీనిపై స్పందించకపోవడంలో ఆంతర్యం ఏమిటి? జనాన్ని ట్రాక్టర్లతో తొక్కిస్తున్నారు, పెట్రోల్ పోసి తగులబెడుతున్నారు. దళితులను చంపి ఇంటికే డోర్ డెలివరీ చేస్తున్నారు. పాలకపక్ష నాయకులే వీటన్నింటికి తెగబడుతూ ఎవరినీ సురక్షితంగా ఉండనివ్వడం లేదు. శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పాయి. పారదర్శకత, జవాబుదారీతనం లోపించి, పాలన అరాచక స్థాయికి చేరింది.ప్రజలకు ఉపయోగపడే ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసకర పాలనకు నాంది పలికారు. నాలుగేళ్ల పాలనలో సంపద సృష్టించే రూ.2 లక్షల కోట్ల విలువైన అమరావతిని నాశనం చేశారు. ఏపీ జీవనాడి పోలవరాన్ని అటకెక్కించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు జీవో నెం.1 తెచ్చారు. ప్రజలకు వాస్తవాలు చెప్పే పత్రికలు, మీడియాపై ఉక్కు పాదం మోపేందుకు మరో జీవో తెచ్చారు. కొన్ని ఛానళ్లు, పత్రికలపై విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. చట్టసభల్లో ప్రతిపక్షాలపై భౌతికంగా, మౌఖికంగా దాడులకు పాల్పడ్డారు. రుషికొండను బోడిగుండుగా మార్చారు. సహజ వనరులను కొల్లగొడుతున్నారు. ఏజెన్సీలో గంజాయి సాగు, అక్రమ మైనింగ్‌తో పాటు, విశాఖలో 40వేల కోట్ల రూపాయల విలువైన భూములను దోచుకున్నారు. రాయలసీమ ప్రాజెక్టులను గాలికొదిలేశారు. హంద్రీనీవా, గాలేరు నగరిని అటకెక్కించారు. ప్రభుత్వ అడ్డగోలు, అప్రజాస్వామిక నిర్ణయాలను రద్దు చేశారన్న అక్కసుతో న్యాయవ్యవస్థపైనే దాడికి తెగబడ్డారు. పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకుని సామాన్యుల నుంచి ప్రతిపక్ష నేతల వరకు వేధిస్తున్నారు.కొత్త రోడ్లు వేయకపోగా ఉన్న రోడ్లను ధ్వంసం చేశారు. కనీసం వాటికి మరమ్మత్తులు కూడా చేయడం లేదు. జే ట్యాక్స్ కమీషన్ల కోసం పారిశ్రామికవేత్తలపై బెదిరింపులకు పాల్పడటంతో వారు పక్క రాష్ట్రాలకు వలసపోతున్నారు. ఆరు లక్షల మందికి పెన్షన్లు తొలగించారు. ప్రజల భావ ప్రకటన హక్కుపై ముప్పేట దాడి చేస్తున్నారు. దేశ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను హరిస్తున్నారు. నాలుగేళ్లలో నాలుగు వందల మంది ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు పెట్టి కస్టోడియల్ టార్చర్‌కు పాల్పడ్డారు. ఎస్సీ, ఎస్టీలపైనే అట్రాసిటీ కేసులు పెట్టి చట్టాన్ని నీరుగార్చుతున్నారు. ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని చెప్పి, నాలుగేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదు. అధికారంలోకి వస్తే ధరలు, పన్నులు, ఛార్జీలు పెంచమని చెప్పి, ఒక్కో కుటుంబంపై రూ. 7,86,413 భారం మోపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యపాన నిషేదం చేస్తానని మహిళలను నమ్మించి, నాలుగేళ్లలో మద్యం ధరలు పెంచి రూ.42 వేల కోట్లు దోచుకున్నారు. ప్రతిపక్ష నాయకుడిగా విద్యుత్ ఛార్జీలు పెంచమని చెప్పి, నాలుగేళ్లలో 8 సార్లు ఛార్జీలు పెంచి, రూ.57 వేల కోట్ల భారం వినియోగదారులపై మోపారు. రాష్ట్ర అప్పులను 10 లక్షల కోట్లకు చేర్చారు. 25 మంది ఎంపీలనిస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక తన కేసుల మాఫీ కోసం రాష్ట్ర ప్రయోజనాలను గాలికి వదిలేశారు.అక్క, చెల్లెమ్మలకు అన్యాయం జరిగితే గన్ను కంటే ముందు జగన్ వస్తాడని చెప్పి, నాలుగేళ్లలో మహిళలపై 52,587 నేరాలు జరిగినా ఒక్కరికీ న్యాయం చేయలేదు. మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే కేసుల్లో దేశంలోనే ఏపీ మొదటి స్థానంలో ఉంది. కమీషన్ల కోసం నాలుగేళ్లలో మూడుసార్లు ఇసుక పాలసీలు మార్చి తన బినామీ కంపెనీలకు కట్టబెట్టి రూ.12వేల కోట్లు కొల్లకొట్టారు. స్మార్ట్ మీటర్లలో రూ.12 వేల కోట్ల అవినీతి జరిగింది.రాష్ట్రంలో అభివృద్ధి లేకపోవడానికి, రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోవడానికి జగన్‌రెడ్డి అవినీతి, అసమర్థతే కారణం. ఎడాపెడా వాగ్దానాలు చేసి వాటిల్లో ఒక్కటి కూడా సక్రమంగా అమలు చేయలేదు. 99 శాతం హామీలు నెరవేర్చామంటూ ప్రగల్భాలు పలుకుతున్నారు. అధికారం చేజారిపోతుందనే అభద్రతాభావం మొదలైంది. దీంతో ప్రతిరోజూ అబద్ధాలను వండివారుస్తున్నారు. కేవలం కక్షసాధింపులకే అధికారాన్ని వాడుతున్నారు. జగన్ పాలనలో ఏ వర్గమూ సంతోషంగా లేదు. సొంత బాబాయి వివేకా హత్యకు కుట్ర పన్ని ఎన్నికల్లో లబ్ధి పొందారు. ఇప్పుడు బాబాయి హంతకులను కాపాడుతూ వారిని సురక్షితంగా ఉంచుతున్నారు. ఇప్పుడు సురక్ష పేరుతో కొత్త నాటకానికి తెరతీశారు. ప్రజలు కళ్లు తెరవకపోతే మరింత చీకట్లోకి పోయే ప్రమాదం ఉంది.

# ఉపా పాపాన్ని కాంగ్రెస్ కడిగేసుకోగలదా?





"..స్థూలంగా చెప్పాలంటే, బెయిల్ దొరకడాన్ని కష్టం చేస్తున్నాం, అంతే. ఇప్పుడు మాత్రం అన్ని కేసుల్లో బెయిల్ దొరుకుతోందా, పెద్ద నేరాల విషయంలో, పూర్తి దర్యాప్తు జరిగేదాకా కోర్టు బెయిల్ ఇవ్వడం లేదు కదా, ఇదేమంత అసాధారణం కాదు." ఈ మాటలన్నది పి. చిదంబరం. 2008లో ఉపా చట్టం సవరణ సందర్భంగా చర్చలో చట్టసభలలో ఆయన ఊరడింపు అది. ఆరునెలలో, సంవత్సరాల తరబడో జైలుకు వీలుకల్పిస్తూ, బెయిల్‌ను అసాధ్యం చేసిన సవరణ అది. నిర్వచించిన ప్రకారం చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన సంఘాలను కట్టడి చేయడం దగ్గర నుంచి, వ్యక్తులకు ఉగ్రవాద హోదా ఇవ్వడం దాకా, ఏ కారణం చెప్పకుండా ఆరునెలలపాటు నిర్బంధించడం దగ్గర నుంచి, ప్రాథమిక సాక్ష్యాధారాల గురించిన కోర్టు సంతృప్తి, అసంతృప్తుల మీద బెయిల్ నిర్ణయం దాకా, నేరం చేయడమే కాదు, నేరం చేయాలనే ఉద్దేశ్యం కూడా నేరం కావడం నుంచి, భారతపౌరులకు నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవలసి రావడం దాకా ఉపాచట్టం, కోరలూ కొమ్ములూ పెంచుకుంటూ బ్రహ్మరాక్షసిగా ఎదిగిపోయింది. పెంచిందీ పోషించిందీ కాంగ్రెస్ అయితే, వేటను వేగవంతం, ఉధృతం చేసింది బిజెపి.వామపక్షాలవారో అప్పటికింకా మిగిలిన ప్రజాస్వామిక వాదులో ఎవరో కానీ, ఇటువంటి క్రూరచట్టం దుర్వినియోగం కావడం గురించి భయాలను పార్లమెంటులో పంచుకున్నారు. ఛ, ఛ, ఈ చట్టం చాలా అరుదైన సందర్భాలలో మాత్రమే ఉపయోగించేది, దుర్వినియోగం ప్రశ్నే లేదు అని చిదంబరం బుజ్జగింపులు పలికారు. సవరణలు ఆమోదం పొందాయి. 2012లో కూడా మరోసారి సవరణలు ప్రవేశించాయి. బెయిల్ నిబంధనల సవరణలు. భయాలు మళ్లీ వ్యక్తమయ్యాయి. ఏవో అభయాలు లభించాయి. 2019లో హోంమంత్రిగా అమిత్ షా, ఉపాకు మరో సవరణ. సంస్థలే కాకుండా వ్యక్తులకు కూడా టెర్రరిస్టు కిరీటం. చిదంబరం లాగా చిద్విలాసపు మాటలు అమిత్ షాకు రావు. ఈ సవరణ చూసి భయపడవలసిన అవసరం టెర్రరిస్టులకే ఉంటుంది అని ముందరి కాళ్లకు బంధం వేశారు. క్రూర ఘోర చట్టం అంటూ చట్టసభలలో కాంగ్రెస్ చాలా గొడవ చేసింది. చివరకు ఓటు మాత్రం ఉబలాటంతో వేసి, బిల్లును గెలిపించింది.గాంధీజీ జాతీయోద్యమంలో చేపట్టిన తొలి అంశాలలో రౌలట్ చట్టం ఒకటి. అత్యంత దుర్మార్గమైన చట్టం అది. దాన్ని నిరంకుశమైనది, పాపిష్ఠిదీ అని గాంధీ అభివర్ణించారు. కానీ, ఉపా ముందు రౌలట్ సాధుజంతువులాగా కనిపిస్తుంది. మరి, ఊపా సందర్భంలో కూడా గాంధీకి ప్రాసంగికత ఉందా?ఇప్పుడు, అమెరికా అధ్యక్షుడు బైడెన్‌తో ప్రధాని మోదీ సమావేశమవుతున్న వేళ, 70 మందికి పైగా అమెరికన్ ప్రజాప్రతినిధులు ఒక లేఖ రాశారు. భారత్‌లో భావప్రకటనా స్వేచ్ఛకు, మానవహక్కులకు తీవ్ర విఘాతం కలుగుతున్నట్టు విశ్వసనీయ సమాచారం లభిస్తున్నదని, దాని గురించి బైడెన్ ప్రస్తావించాలని వారు కోరారు. ఉభయ సమాజాలలో నైతిక ప్రభావాలు వేసిన గాంధీ, మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్‌లను వారు ఆ లేఖలో ప్రస్తావించారు. ఉపా పేరు వారు నేరుగా తీయలేదు కానీ, భారత్‌లో మానవహక్కుల గురించి ఉపాను మినహాయించి మాట్లాడలేము. గాంధీ వారసత్వాన్ని చెప్పుకుంటున్న పార్టీ, ఉపా మీద సత్యాగ్రహం కాదు కదా, పెదవి విప్పడం కూడా భాగ్యమై పోయింది. ఓటింగ్ సమయంలో ఏమి చేసినా, చర్చలో విలువల గురించి మాట్లాడుతున్నారు కదా అని సంతోషించాలి. స్టాన్ స్వామి చనిపోయినప్పుడు, ప్రతిపక్ష నాయకులతో కలసి సోనియాగాంధీ కూడా రాష్ట్రపతికి లేఖరాసి, రాజకీయ ఉద్దేశ్యాలతో బంధించిన ఖైదీలను విడుదల చేయాలని కోరినందుకు, ఉపా చట్టం దుర్వినియోగాన్ని ఖండించినందుకు సంబరపడాలి. నిజానికి ఒక జాతీయ పాత్రికేయుడు వ్యాఖ్యానించినట్టు, ఉపాకు వినియోగం, దుర్వినియోగం అంటూ రెండు లేవు. ఉన్నది ఒక్కటే, దుర్వినియోగం. అయితే, ఉపాను రద్దు చేయాలన్న డిమాండ్ ఆ లేఖలో లేకపోవడానికి కాంగ్రెస్ మాత్రమే కారణం కానక్కరలేదు. అనుబంధ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు తక్కువ తినలేదు. ఇప్పుడు హరగోపాల్ పైనా, మరో అయిదుగురి పైనా కేసు ఉపసంహరించిన కెసిఆర్ పార్టీ కూడా 2019లో ఆ ప్రమాదకర సవరణలను ఆమోదించినదే.ఒక న్యాయమూర్తి ప్రస్తావవశంగా అన్నట్టు, నేర విచారణా ప్రక్రియే శిక్షగా పరిణమించడానికి పెద్ద ఉదాహరణ ఉపాచట్టం. ఈ చట్టం ద్వారా అరెస్టయిన వారికి చివరకు శిక్షలు పడడం చెప్పుకోదగ్గ శాతంలో లేదు. కానీ, రెండు దశాబ్దాల దాకా ఈ ప్రక్రియలో బాధితులైన వారున్నారు. ఢిల్లీ హింసాకాండ పేరుతో నమోదయిన ఉపా కేసుల్లో అత్యధికులకు ఇంకా మూడేళ్ల నుంచి బెయిల్ రానేలేదు, పోనీ విచారణ ప్రక్రియ మొదలయిందా అంటే అదీ లేదు. ఈశాన్య రాష్ట్రాలతో, కశ్మీర్‌తో, అస్సాం, ఝూర?ండ్, కేరళ లతో పోలిస్తే కూడా తెలంగాణలో ఉపా కేసులు తక్కువే కావచ్చును కానీ, ఈ కేసులు సమాజంలో క్రియాశీల ఆచరణలో ఉన్న ప్రజాస్వామిక వాదులందరినీ ఆవరించాయి. ఉపా కేసులకు ఎన్ఐఎకు ఉన్న ముడి కారణంగా, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలలో ఎవరి ప్రమేయం ఎంతో తెలియదు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన కేసులను మధ్యలో ఎన్ఐఎ స్వాధీనం చేసుకోగలదు, విచారణలో పాలుపంచుకోగలదు. గతంలో ఉన్నట్టు, శాంతిభద్రతల విషయంలో రాష్ట్రాలకు పరిధి, స్వతంత్రత లేదు. ఫెడరలిజానికి ఇంతటి నష్టం చేయడంలో కాంగ్రెస్ పాత్రే మొదటిది, ఘనమైనది. ఈ రోజు దేశంలో ఏర్పడిన వాతావరణానికి కావలసిన ప్రాథమిక సదుపాయాలన్నీ కాంగ్రెస్ పార్టీయే సమకూర్చిపెట్టింది. ఈ విషయంలో బిజెపియే నయం. 2008లో చిదంబరం సవరణ చేస్తున్నప్పుడు, దాన్ని వ్యతిరేకించకపోగా, మరింత కఠిన నిబంధనలు ఉండాలని కోరింది. యుపిఎ హయాంలో అవతరించిన ఎన్ఐఎను స్వాగతించి, తన పాలనలో మరింత విస్తృతంగా లాభదాయకంగా ప్రయోగించసాగింది.ఇదంతా రాజకీయ తీవ్రవాదులను, తీవ్ర అసంతృప్తులను, మిలిటెంట్ ప్రజాకార్యకర్తలను మాత్రమే కాదు, తనను కూడా నష్టపరుస్తున్నదని కాంగ్రెస్ గుర్తించేసరికి పుణ్యకాలం గడచిపోయింది. భ్రష్టులైన మిత్రపక్షాలు, ప్రాంతీయపక్షాలు, అవకాశవాదంతోనో, భయంతోనో కేంద్రానికి సాగిలపడుతున్నాయి. ఆర్థికరంగంలోను, శాంతిభద్రతల రంగంలోను దర్యాప్తుసంస్థల కొరడాలకు మునుపటి పెద్దమనుషులు కూడా కుంగిపోయారు. ఎదురులేనితనం పెరిగిపోయింది. కొనప్రాణంతో ఉన్నప్పుడు కానీ కాంగ్రెస్‌కు ప్రజాస్వామ్యం ఆర్తనాదం వినిపించలేదు. ఈ మధ్య కాలంలో ప్రజాస్వామిక స్వరం కాంగ్రెస్ నుంచి తరచుగా వినిపిస్తున్నది. ఉపా వంటి చట్టాన్ని, తరువాత కాలంలో టాడాను రూపొందించి, అమలు చేసినందుకు కనీసం పశ్చాత్తాపాన్ని ప్రకటించి ఉండవలసింది. చిదంబరం, కపిల్ సిబల్ వంటి వారు తమ పత్రికావ్యాసాలలో గతంలో చేసిన నేరాలను ఒప్పుకున్నా బాగుండేది. కనీసం కొన్ని తప్పులనైనా అంగీకరించిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉన్నది.రాహుల్ గాంధీ జోడోయాత్రలో దేశంనాడిని తెలుసుకోవడానికి ప్రయత్నించినట్టే కనిపించింది. అతనికి రెండు బాధ్యతలున్నాయి. కాంగ్రెస్‌ను బతికించుకోవడం, భవిష్యత్తులో ఇటువంటి విపత్కర పరిస్థితి రాకుండా, ఏకస్వామ్యపు, మతస్వామ్యపు అవలక్షణాలను తొలగించి, సామరస్య సహజీవన విలువలను పునరుద్ధరించడం. ఆ కర్తవ్యాన్ని అతను గుర్తించాడా? గుర్తించినా నెరవేర్చగలడా? కర్ణాటక ఎన్నికల నేపథ్యంలో, అక్కడ అప్పటి బిజెపి ప్రభుత్వం దూకుడుగా అనుసరిస్తున్న విభజన విధానాలను ఎదుర్కొనడం గురించి చర్చలో, జోడో యాత్రలో పాల్గొంటున్న యోగేంద్ర యాదవ్ ఒక మాట అన్నారు. 'ఇప్పుడు కాంగ్రెస్ మాట్లాడడానికి, చేయడానికి అతి కొద్ది అవకాశం మాత్రమే ఉన్నది, దాన్ని జాగ్రత్తగా ఉపయోగించుకుంటూ, అవకాశాన్ని పెద్దది చేసుకోవాలి'. నిజమే కావచ్చు, స్వయంగా తన ఉనికే ప్రశ్నార్థకమైనప్పుడు జాగ్రత్తలు అవసరం కావచ్చు. కానీ, అనేక కీలక సందర్భాలలో కాంగ్రెస్ మౌనం కానీ, మతతత్వంతో రాజీపడడం కానీ, వ్యూహమో, ద్రోహమో అర్థం కాదు. మరి అతి పెద్ద అంశమయిన ఉపా రద్దు అన్న నినాదాన్ని కాంగ్రెస్ బాహాటంగా స్వీకరించగలదా? పోనీ, ఆ ఆకాంక్షను సానుభూతితో మాత్రమే కాదు, స్వచర్మ రక్షణ కోసం కూడా పరిశీలనలో ఉంచగలదా?

దేశంలోని వివిధ ప్రజాస్వామిక సంస్థలు, ఉద్యమాలు, దళిత బహుజన ప్రజాశ్రేణులు మెరుగైన హక్కుల వాతావరణానికి ప్రతీకగా ఉపా రద్దు డిమాండ్‌ను ప్రతిపక్షాల ముందు, ప్రజల ముందు పెట్టగలవా? హైదరాబాద్ గుండా జోడోయాత్ర వెడుతున్నప్పుడు, ప్రొఫెసర్ హరగోపాల్ రాహుల్ గాంధీని అడిగారు, ఉపా చట్టం మీద మీరు ఒక వైఖరి తీసుకుని ప్రజాస్వామిక శక్తులకు బలం ఇవ్వాలని. అప్పటికే హరగోపాల్ మీద ఉపా ఉన్నది కానీ, అది పోలీసులకు తప్ప ఆయనకు తెలియదు. రాహుల్ గాంధీ సాలోచనగా విన్నారు. బహుశా, దేశంలో ఇంకా అనేక చోట్ల పౌరసమాజ ప్రతినిధులు ఇదే ఆకాంక్షను, ఇతర సమస్యలను రాహుల్‌తో పంచుకుని ఉంటారు. ఆ చట్టాన్ని చూసి భయపడేవాళ్లు, దాన్ని వ్యతిరేకించేవాళ్లు, టెర్రరిస్టులు కానక్కరలేదని గ్రహించి ఉంటారు.

# యుద్ధానంతర శోకగీతం

నువ్వు వచ్చావు కదా
ఈ చిత్తడి సాయంత్రం
చలిలో పెనుగాలులహోరు వలయంలో
సన్నని దారుల గుండా లోతైన లోయల దాటి
పాములా వంకరలు తిరుగుతూ ప్రవహిస్తున్న
వంకలు వాగులు నదుల మీదుగా ఈది
శిఖరాలపై ఎగిరి
నీదైన నీదాని కోసం నీకు నువ్వు ఓడిపోయి
నిన్ను నువ్వు త్యజించి
రాజమహాలు నుంచి రంగుల చక్రంలోంచి
ఈ ఇనుప చువ్వల చట్రం నుంచి
చుట్టుముట్టిన అలవికాని కాంక్షల నుంచి
అబద్ధపు జీవనంలోంచి
బయల్పడుతూ బయట పడుతూ
ఒకపెద్ద నిప్పుల కుంపటిని మోస్తూ
ఒక అపకీర్తి వాదనను భరిస్తూ
ఇన్ని కత్తుల వంతెనల్ని దాటుకుంటూ
ఇన్ని గొంతు మీది
అడకత్తెరల్ని పక్కకు తోసేసుకొంటూ
ఇక్కడి ఈ సమాధుల వనంలోకి
ఈ శ్మశాన ప్రశాంతతలోకి
గెలవ ప్రయత్నించి పోరాడి ఓడిపోయి
మరణించిన నీ ప్రియ చెలికాడిని

బతికించడానికై కదా
వో జీవన రవళివై వచ్చావు
ఈ క్రూర ఘోర మృగారణ్యంలో ఒక్కర్తివి నువ్వు
రక్తం వర్షిస్తున్న పాదాల్ని లెక్కచేయక
సాగిన ఒంటరి దారివి నువ్వు
దారంతా పరుచుకున్న నరికే కత్తుల్ని దూసే బా
లెక్కచేయక నడచిన పాదానివి నువ్వు
నిజంగా ఒక సాహసానివి
ఒక అద్భుత చరిత్రవి
నైతిక అనైతికాల మధ్య
మనసు మాత్రమే చూడగల సరళ రేఖవి
గొప్ప ముగింపునకు శ్రీకారానివి
ఎన్ని యోజనాల దూరమో
ఎన్ని యుగాల యుద్ధమో
ఇంకా సాగుతూనే ఉంది !
మసీదు గోడల మీదనో
మందిర గోపుర కలశాల పైనో
పావురాల కుత్తకలు తెగనిదెప్పుడు
నువ్వూ నేను ఒక్కరిమే కాదు బీ
ప్రేమ ఎప్పుడూ
ఒక కళింగ యుద్ధానంతర శోక గీతం
రా ... నా ప్రియ నెచ్చెలీ ...



నన్ను అనునయిస్తూ
ఈ చలనరహిత శయన మందిరంలోకి
నిర్భయ ప్రపంచంలో రేపు
మనం తొలి పొద్దయి ఉదయిద్దాం!

– లోసారి సుధాకర్

## జిల్లాలో తొలివిడతగా 240 మంది జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు: పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి



పల్నాడు జిల్లా. నరసరావుపేట, జూన్ 22.( ప్రజా పాలన ప్రతినిధి.): జిల్లాలో తొలివిడతగా 240 మంది విలేకరులకు అక్రెడిటేషన్లు మంజూరు చేయనున్నామని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సమావేశానికి జిల్లా కలెక్టర్ శివశంకర్ అధ్యక్షత వహించారు. కమిటీ 131 మంది ప్రింట్ మీడియా జర్నలిస్టులు, 101 మంది ఎలాక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల, 6 గురు ప్రభుత్వ మీడియా ప్రతినిథులు, ఇద్దరు వెటరన్ జర్నలిస్టులు కలుపుకుని మొత్తం 240 మంది అక్రెడిటేషన్ల దరఖాస్తులకు ఆమోదం తెలిపిందన్నారు. అర్హత కలిగి ఆన్ లైన్ లో దరఖాస్తులు సరిగా నింపని జర్నలిస్టులు, చిన్న పత్రికలు, పీరియాడికల్స్ మరియు కేబుల్ ఛానెళ్లకు మలి విడత కమిటీలో అక్రెడిటేషన్లు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వినాయకం, కమిటీ సభ్యులు లవ కుమార్ రెడ్డి(సాక్షి పత్రిక), బుచ్చిబాబు (ప్రజాశక్తి), సుంకురెడ్డి (సాక్షి టీవీ), బి.ఎన్ ప్రసాద్ (టీవీ9), కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ ధనలక్ష్మి, జిల్లా ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ సునీల, కమిటీ కన్వీనర్ దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎత్తిపోతల పథక మోటార్లను ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



వీరులపాడు జూన్ 22 ప్రజా పాలన ప్రతినిధి మండ లంలోని వి.అన్నవరం గ్రామంలో ఎత్తిపోతల పథకం యొక్క పంప్ హౌస్ కు నూతనంగా ఏర్పాటు చేసిన మోటార్లను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రారంభింపంట భూములకు నీటిని వి డుదల చేశారుఈ సందర్భంగాఎమ్మెల్యేమాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రైతుల సం క్షేమమే లక్ష్యంగా పనులు కొనసాగిస్తు న్నారని, రా ష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణం వాటి పని తీరుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. వీ.అన్నవరం గ్రామ ఎత్తిపోతల పథకం యొక్క మోటార్లు పాడైపోవడం తో పంట పొలాలకు సక్రమంగా నీరు అందక రైతులు ఇబ్బంది పడ్డారని.. నేడు మోటార్లకు మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకువచ్చామన్నారు. ఖరీఫ్ సీజన్ లో పంటలు సాగు చేస్తున్న రైతులకు సా గునీరు అందించేందుకు మూడు మోటార్లను ఆన్ చే సి నీటిని విడుదల చేసినట్లు చెప్పారు. రైతులు సక్ర మంగా నీటి వాటాను వినియోగించుకోవాలని, పంట లు కాపాడుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హా మీ ఇచ్చారు. రైతులు కూడా ఒకరికొకరు తోడ్పడునం దించుకుంటూ అన్ని పొలాలకు నీరు సరఫరా అ య్యేలా సహకరించుకోవాలని సూచించారు ఈ కార్య క్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మీ ముత్తారెడ్డి, జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య, చెండ్యాల రామకృష్ణ, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

# వామ్మో గుంతలు

### ఆర్ అండ్ బి రోడ్డు గుంతలు పూడ్చండి :సిపిఐ సైదా

కారంపూడి... జూన్22...ప్రజాపాలన... ప్రతినిది :పట్టణంలోని పలు ఆర్ అండ్ బి రోడ్లు భారీ గుంతల పడి వాహనదారులకు పాదాచార్యులకు ఇబ్బందికరంగా ఉందని సిపిఐ మండల కార్యదర్శి షేక్ సైదా అన్నారు మండలంలోని రోడ్లు ఎటు చూసినా గుంతల మాయమై ఉన్నాయని బస్టాండ్ సెంటర్ వినుకొండ రోడ్డు నాగార్జునసాగర్ కుడి కాలువ బ్రిడ్జి పై స్టేట్ బ్యాంక్ దగ్గర రోడ్ల అధ్వానంగా



ఉన్నాయని మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పది రోజులుగా కారంపుడిలో గడపగడప కార్యక్రమం కు ఎమ్మెల్యే వస్తున్నారు అనీ వారికి గుంతలు కనపడలేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా మాచర్ల ఎమ్మెల్యే చరువు తీసుకొని గుంతల పూడ్చి రోడ్లు సరిచేయాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని వారు అన్నారు . గుంతల వలన ట్రాఫిక్ ఆగిపోవడమే కాక బైకులు గుంతలో పడి కింద పడి యాక్సిడెంట్ అయిన పరిస్థితి కూడా కనబడుతుంది. అధికారులు ఈ గుంతలను పట్టించుకోకపోవడం మరమ్మత్తులు చేసి తూతూ మంత్రంగా అధికారులు చేపడుతున్నారు మళ్లీ గుంతలు యధావిధిగా ఏర్పడుతున్నాయి.అధికారులు తక్షణమే స్పందించి గుంతలను పూడ్చి ప్రజలకు వాహనదారులకు పాదాచారులకు ఇబ్బంది లేకుండా చేయాలని సిపిఐ మండల కార్యదర్శి షేక్ సైదా అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సురె హనుమంతరావు సిపిఐ మండల సహాయ కార్యదర్శి కూరాకుల వెంకట శివయ్య ఒప్పిచెర్ల కార్యదర్శి ఇందూరి శ్రీనివాసరావు కొదమగుండ్ల కార్యదర్శి మేకపోతు చిన్నకోటిరెడ్డి గాలం శ్రీను సిహెచ్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి 125 వ జయంతి ముగింపు ఉత్సవాల పోస్టర్‌ని ఆవిష్కరించిన ఎన్ టి ఆర్ జిల్లా కలెక్టర్



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి : అల్లూరి సీతారామ రాజు వ జన్మదిన ముగింపు ఉత్సవాలని పురస్కరించుకొని ఎఫ్ టి పి సి ఇండియా మరియు క్షత్రియ ఐక్య వేదికలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఏ ఎస్ ఆర్ పాన్ ఇండియా అవార్డ్స్ కి తమ సహకారం సంపూర్ణంగా ఉంటుందని ఎన్ టి ఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు పేర్కొన్నారు. బ్రిటిష్ ప్రభుత్వంపై వీరోచిత పోరాటం జరిపిన అల్లూరి గిరిజన బాంధవ్యునిగా, దేశభక్తికి మారుపేరుగా నిలిచారని పేర్కొన్నారు.ఎఫ్ టి పి సి ఇండియా చైర్మన్ జంగా చైతన్య మాట్లాడుతూ బ్రిటిష్ వారిని గడగడలాడించి వారికి నిద్రలేని రాత్రులు చేసిన తెలుగు వీరుడి వ జన్మదిన ముగింపు ఉత్సవాలు పురస్కరించుకొని వివిధ రంగాలలో పేరుగాంచిన 16 రాష్ట్రాలకు చెందిన ప్రముఖులను సత్కరించుకొనే అవకాశం మా సంస్థకి దక్కడాన్ని గొప్ప అవకాశంగా భావించి ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జులై వ తేదీన నిర్వహిస్తున్నామని , సినీ సామాజిక, వైద్య సాంస్కృతిక రంగాలకు చెందిన ప్రముఖులను ఆరోజు సత్కరించనున్నట్లు తెలిపారు. ప్రధాని మోడీ గారు ప్రారంభ ఉత్సవాలకు విచ్చేయడం ద్వారా అల్లూరి ఖ్యాతి దేశవ్యాప్తంగా తెలిసిందని , ఈ జాతీయ కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా నేటి తరానికి అల్లూరి దేశభక్తి గురించి తెలుసుకొనే మంచి కార్యక్రమానికి ఎఫ్ టి పి సి శ్రీకారంచుట్టడం అభినందనీయమని క్షత్రియ ఐక్య వేదిక వ్యవస్థాపకులు వీస్ వర్మ పాకలపాటి పేర్కొన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సంస్థ కమిటీ సభ్యులు రామ్ చంద్, విశ్వనాథ్, శ్రీనివాస్ , వెంకటేష్ పాల్గొన్నారు

# కులమతాలకు అతీతంగా కళ్యాణ కానుక: డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్



పిడుగురాళ్ల... జూన్22...ప్రజాపాలన... ప్రతినిధి :చింతలపూడి ఛారిటబుల్ ట్రస్ట్, పల్నాడు హాస్పిటల్స్ ఆధ్వర్యంలో చింతలపూడి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కల్యాణ కానుకని పార్టీలకు అతీతంగా కుల, మతాల సాంప్రదాయలకు తగ్గట్లుగా ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ అశోక్ కుమార్ చింతలపూడి తెలిపారు. కల్యాణ కానుకలో భాగంగా గురువారం పిడుగురాళ్ల మండలం తుమ్మల చెరువు గ్రామంలో షేక్ మొహిద్దీన్ భాషా నాగుల్ బి ల కుమార్తె, పెళ్లికూతురు ముబీనా కు బంగారపు ఉంగరంతో పాటు పట్టుచీర, సారెను ఇచ్చి ఆశీర్వదించిన డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ కల్యాణ కానుకకి శ్రీకారం చుట్టిన తక్కువ కాలంలోనే పేద, మధ్యతరగతి కుటుంబాల్లో మంచి స్పందన లభించిందని ఈ కానుకని ఆపే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. కల్యాణ కానుకని విస్తృతం చేయడానికి మండలాల్లో ప్లెక్సీలు వేశామని చెప్పు కొచ్చారు. పల్నాడు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అశోక్ కుమార్ సూచించారు. తుమ్మలచెరువు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, చింతలపూడి బ్రదర్స్ అభిమానులు పాల్గొన్నారు.

## అలవాల గ్రామంలో డా.చదలవాడ పర్యటన



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 22 (ప్రజాపాలన ప్రతినిధి): రొంపిచర్ల మండలం అలవాల గ్రామంలో గురువారం నాడు నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పర్యటించి పలు శుభకార్యాలలో ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.తమ అభిమాన నాయకుని రాకతో గ్రామస్తులు టీడీపీ కార్యకర్తలు సంతోషంతో పూలదండలు వేసి శాలువా కప్పి డా.చదలవాడ అరవింద బాబుకు ఘన స్వాగతం పలికారు.అనంతరం డా.చదలవాడ వైసీపీ గుండాల చేతిలో హత్యకు గురైన వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి తెలుగుదేశం పార్టీ,నేను అండగా ఉంటామని బాలకోటి రెడ్డి కుటుంబ సభ్యులకు భరోసాని ఇచ్చారు.బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ డా.చదలవాడ అరవింద బాబు భావోద్వేగానికి లోనయ్యారు.అనంతరం డా.చదలవాడ మాట్లాడుతూ వెన్నా బాలకోటిరెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక వైసీపీ గుండాలు నరసరావుపేట వైసిపి ఆఫీసులో పధక రచన చేసి హత్య చేశారని ఆవేదన చెందారు.వెన్నా నాగేంద్రమ్మను బాలకోటిరెడ్డి హత్య కేసులో రాజీకి రావాలని వైసీపీ గుండాలు బెదిరిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని డా.చదలవాడ వాపోయారు.మన నాయకుడు బాలకోటరెడ్డిని పోగొట్టుకున్న విధంగా పోలీసులను నమ్ముకుని నాగేంద్రమ్మని కూడా పోగొట్టుకోకుండా టీడీపీ నాయకులు,కార్యకర్తలు నాగేంద్రమ్మకు రక్షణగా నిలవాలని డా.చదలవాడ పిలుపునిచ్చారు.2024లో రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమని వెన్నా బాలకోటిరెడ్డి హత్యలో పాత్రధారులు,సూత్రధారులను ఎవరిని వదిలిపెట్టమని బాలకోటిరెడ్డి హత్యతో సంబంధమున్న ప్రతి ఒక్కరిని శిక్షిస్తామని డా.చదలవాడ హెచ్చరించారు.పోలీసులు పద్ధతి మార్చుకొని ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించకపోతే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బాషా, శివ రెడ్డి,లక్ష్మయ్య,మన్నన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర నేత కు సవాల్..: ఎమ్మెల్యే రామిరెడ్డి

### నా ఇంటి పై చేసినా ఆరోపణలు నిరూపించితే నా ఇంటిని నేనె కూల్చుతా.. లేని యెడల నీ పదవీ కి రాజీనామా చేస్తావా.. సవాల్...



కావలి జూన్ 22 ( ప్రజాపాలన): బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు పై కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సవాల్ చేశారు. నాపై తప్పుడు ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని దుయ్యబట్టారు. నిజాలు తెలుసుకొని మాట్లాడాల తప్ప ఎవరో ఎదో చెపితే అది మాట్లాడడం సరైంది కాదని హితవు పలికారు. జిల్లా బిజెపి నాయకుడు( ప్యాకేజి) అధ్యక్షుడు భరత్ మాటలు విని ప్రెస్ మీట్ పెట్టడం సిగ్గు చేటు అని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే తన నివాసం లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భరత్ అనే వ్యక్తి వార్డ్ నెంబర్ అతనికి జిల్లా పదవి ఎలా ఇచ్చారు.గతం లో టీడీపీ ప్రభుత్వం లో టీడీపీ మద్దతు తో వైస్ చైర్మన్ గా ఉ న్నప్పుడు కావలి పుర ప్రజలకు ఏమి ఒరగబెట్టారు. ఏమి చేసినట్లు కాంట్రాక్ట్ ల దగ్గర నిరోద్యగ యువతి యువకులు దగ్గర ఉద్యోగం ఇపిస్తానని వారిని మోసం చేసిన ఘనత భరత్ ది కదా ... నీది ఒక బతుకేనా భరత్ జాగ్రత్త.. ఒళ్ళు దగ్గర పెట్టుకో ప్యాకేజి మోసగాడా నీ వల్ల ఎందరో నష్టపోయిన బాధితులు ఉన్నారు. నీవు ఒక చిటర్, జోకర్, అని ఎద్దేవాచేశారు..వాకాటి నారాయణ 200 కోట్లు బ్యాంక్ లకు ఎగ్గొట్టిన ఘనత వాకాటి నారాయణ ది కదా... నీ జైలు బతుకు నీ చరిత్ర గురించి జిల్లా ప్రజలకు తెలుసు అని అన్నారు. ప్యాకేజి కోసం టిడిపి తో కుమ్మకై రాష్ట్ర నాయకులు ప్యాకేజి కోసం వచిన్నట్లు ఉంది అని హేళన చేశారు . కర్ణాటక లో బిజెపికి సమాధి చేశారు... చెప్పుడు మాటలు విని ఎలా మాట్లాడతారు సోము...వైసిపి పై ఎదో ఒక విదంగా బురద చల్లడం మంచి పద్ధతి కాదు...కష్టం తోవ్యాపారం చేసుకొని పైకి వచ్చిన రాజకీయాలు కి వచ్చి కోట్లు పోగొట్టుకున్న...రాజకీయ లోకి వచ్చి ఏమి సంపాదించలేదు అని అన్నారు.నా ఇంటి స్థలం గౌర్నమెంట్ అయితే నీవు ఎంక్వైరీ చేసుకోవచ్చు సవాల్ .మాగాడివి అయితే రా నా ఇంటి పట్టాలు నీకు ఇస్తా విచారణ చేసుకో అని సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించండి.. చంద్రగిరిని అభివృద్ధి చేసి చూపిస్తా



తిరుపతి జిల్లా, ప్రజాపాలన ప్రతినిధి: తిరుపతి రూరల్ మండలం, పేరూరు పంచాయితీ, హరిపురం కాలనీలో రాములవారి గుడి నుంచి చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, పులివర్తి నాని గారు చేపట్టిన “మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని” 34వ రోజు కార్యక్రమం కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో పులవర్తి నాని గారు మాట్లాడుతూ ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించండి చంద్రగిరిని అభివృద్ధి చేసి చూపిస్తా అంటూ ప్రజల కష్టాలను తెలుసుకుంటూ ముందుకు సాగిపోతున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. యువత గజమాలతో సత్కరించి, టపాకాయలతో స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అడుగడుగునా ప్రజలు పులివర్తి నాని గారికి బ్రహ్మరథం పడుతున్నారు. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలుకుతున్నారు. పులివర్తి నాని గారు సమస్యలు సేకరిస్తూ... భరోసా కల్పిస్తూ... ముందుకు సాగుతున్నారు.

## పొన్నూరులో సీనియర్ జర్నలిస్ట్ కరిముల్లా సంస్మరణ సభ



పొన్నూరు జూన్ 22(ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కరిముల్లా సంస్మరణ సభ గురువారం స్థానిక షాదీఖానాలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని పొన్నూరు జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు తోట రాంబాబు అధ్యక్షతన ముందుగా కరిముల్లా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పత్రికారంగానికి ఎనలేని సేవలు చేసిన కరిముల్లా చిరస్మరణీయుడని కొనియాడారు. కరిముల్లాను ఆదర్శంగా తీసుకొని విలేకరిలు పత్రికా రంగంలో పేరు ప్రతిష్టలు పొందాలని సూచించారు. న్యాయవాది షేక్ బాజీ సాహెబ్, సిపిఐ నాయకుడు ఆరేటి రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు జక్కా శ్రీనివాస్, పొన్నూరు ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, టిడిపి నాయకుడు పటాన్ అహ్మద్ తో పాటు పొన్నూరు అర్బన్ సీఐ ఎం. బాబి పాల్గొన్నారు.

## గోకవరం తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన డీ. సుగుణ...



గోకవరం ప్రజా పాలన జూన్ 22: ఏజెన్సీ ముఖద్వారం మండల కేంద్రమైన గోకవరం రెవెన్యూ అధికారిణి (తాసిల్దారు)గా డి. సుగుణ గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ప్రత్తిపాడు, కిర్లంపూడి మండలాల్లో ఎమ్ఎస్ఓగా విధులు నిర్వర్తించిన సుగుణ పదోన్నతి పై గోకవరంమండల తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు, రెవెన్యూ శాఖ కు సంబంధించి ఏ అవసరం , సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా భాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ సుగుణ ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాని బాబు, గోకవరం మండల వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు కసిరెడ్డి సతీష్ , జాస్మిన్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ బత్తిన రామకృష్ణ తదితరులు లు కలిసి అభినందనలు తెలియజేశారు.

## డిపిఓ జోక్యంతో అచ్చుతాపురంలో చేతిపంపుకు మోక్షం



గోకవరం ప్రజా పాలన జూన్ 22:డిపిఓ జోక్యంతో అచ్చుతాపురంలో చేతిపంపుకు మోక్షం లభించినట్లు గ్రామస్తులు తెలిపారు. గోకవరం మండలం అచ్చుతాపురం గ్రామంలో చేతి పంపు పని చేయకపోవడంతో గ్రామస్తుల ఫిర్యాదు మేరకు జిల్లా పంచాయతీ అధికారి జానా సత్యనారాయణ జోక్యంతో చేతిపంపు మరామ్మత్తులు చేశారు. గ్రామంలో త్రాగునీటి , డ్రైనేజీ , పారిశుధ్యం తదితర సమస్యలు పరిష్కారం చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. దీంతో జిల్లా పంచాయతీ అధికారి సత్యనారాయణ జోక్యం చేసుకొని గోకవరం ఈవోపీఆర్డి రాజేశ్వరరావు, అచ్చుతాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి గోపన్న దొర లకు ఆదేశాలు జారీ చేయడంతో తక్షణమే వారు గ్రామంలో ఉన్న పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ఆమేరకు పల్లపువీధి రామాలయం వద్ద ఉన్న చేతిపంపును మరామత్తు చేయించారు. దీంతో ఆగ్రామస్తులు అధికారులకు, గ్రామపంచాయతీ సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.

# కదం తొక్కిన పసుపు సైన్యం..: అడుగడుగునా జననీరాజనం



పర్చూరు, జూన్ 22, ప్రజాపాలన : తెలుగుదేశం పార్టీ మినీ మ్యానిఫెస్టో, భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్యరథయాత్ర సందర్భంగా, పర్చూరు లో పసుపు సైనికులు కదం తొక్కారు. గురువారం పర్చూరునియోజకవర్గంలో సాగిన యాత్రకు, ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్య కర్తలు, అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు.కారంచేడు వద్ద మహిళలు, చైతన్యయాత్ర బస్సుకు దిష్టి తీసి, మంగళహారతులిచ్చి ఘనంగా స్వాగతం పలికారు.పర్చూరు చైతన్య రథయాత్రకు 300 ట్రాక్టర్లతో అన్నదాతలు అగ్రభాగాన నిలిచారు. జై తెలుగుదేశం, జై జై తెలుగుదేశం, జై చంద్రబాబు, జై ఏలూరి అంటూ, యువత వెయ్యిబైకులతో ర్యాలీలో పాల్గొన్నారు. రోడ్లన్నీ కిక్కిరిసాయి. పర్చూరులో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోడూరి బ్రహ్మచారి, వారి కుటుంబ సభ్యులు, మంగళ వాయిద్యాలతో, మంగళ హారతులు ఇచ్చి, యాత్రకు ఘన స్వాగతం పలికారు. పర్చూరులో రెండు కోట్ల రూపాయల నిధులతో, తెదేపా హయాంలో నిర్మించిన క్రీడా ప్రాంగణం వద్ద, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ తదితర టీడీపీ నేతలు సెల్ఫీ దిగి, ప్రభుత్వానికి ఛాలెంజ్ విసిరారు.అనంతరం బొమ్మల సెంటర్లోని ఎన్టీఆర్, అంబే ద్కర్, రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం 95 అడుగుల అభయాంజనేయ స్వామి యాత్ర బృందం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నేతలను, పూలమాల శాలువాతో సన్మానించారు. అనంతరం అసంపూర్తిగా ఉన్న పర్చూరు వాగును పరిశీలించారు. బొమ్మ ల సెంటర్లో కరపత్రాలు పంపిణీ చేసి టీ తాగారు. రాష్ట్రంలో అక్రమ దందాలు, దౌర్జన్యాలతో వైకాపా పాలన సాగుతుందని, టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మండిపడ్డారు. దాతల సహకారంతో, స్థలాన్ని సమకూర్చి, రెండు కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి, క్రీడా ప్రాంగణాన్ని నిర్మిస్తే, తమ పేరు వేయవలసి వస్తుందని, ఆ ప్రాంగణాన్ని ఇప్పటివరకు ప్రారంభోత్సవం చేయలేదని ఆరోపించారు.తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే, క్రీడాప్రాంగణాన్ని అన్ని హంగులతో తీర్చి దిద్దుతామని, పర్చూరు క్రీడాకారులకు భరోసా ఇచ్చారు. ర్యాలీలో మాజీమంత్రి పత్తిపాటి పుల్లారావు,పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ఎమ్మెల్సీ పంచుమర్తి అను రాధ, మాజి ఎంపి శ్రీరామ్ మాల్యాద్రి, చీరాల ఇంచార్జ్ ఎంఎంకొండయ్య, బాపట్ల ఇంచార్జ్ నరేంద్రవర్మ, నలగల రాజశేఖర్‌బాబు, పర్చూరు మండలాధ్యక్షుడు షంషుద్దీన్, ఇంకొల్లు మండలాధ్యక్షుడు హనుమంతరావు, కారంచేడు అధ్యక్షుడు శ్రీహరి, యద్దనపూడి మండలాధ్యక్షుడు రంగయ్య, చినగంజాం మండలాధ్యక్షుడు పొద వీరయ్య, మార్టూరు మండలాధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు తదితరులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేరస్తుడు అంటే!?

వాడు నేరం చేసి
తప్పించుకున్నా
వాడే దొరికి
ఒప్పుకున్నా
వాడికి వేసేది శిక్షే
ఒకవేళ వాడు
నేరం చేయకున్నా
చేసానని వాడిని ఒప్పించినా
నేరం చేయని వాడు
ఒప్పుకోకున్నా
తప్పు నాదికాదన్నా
బలవంతంగా
ఒప్పించే ప్రయత్నంతో
వాడికి రెట్టింపు శిక్షే
అది బలవన్మరణమే!

అసలు నేరస్తుడంటే
శిక్ష పడిన వాళ్లంతా
నేరస్తులు కాదు
శిక్ష పడనోడు
నిజాయితీ బిడ్డ కాడు!

కుట్రో పొరపాటో
నిర్దోషి కూడా దోషిగా
శిక్షలకు బలౌతాడు!
చిన్నదో పెద్దదో
నేరం ఏదైనా
వాడు చేసినా
అసలు చేయకున్నా
వాడిపుట్టుకేజి
ఈ దేశంలో ఓ పెద్ద నేరం!

అసలు నేరాలకు
చట్టం న్యాయం
తెలియని వారే
ఎక్కువగా..!
అందుకే
నేరం అంటే
నేరస్థుడంటే
ఇక్కడ దానికి
అనుమానాలు
అవమానాలు
'కులమానాలు '
చాలా వున్నాయ్!
ఇక్కడ
భక్తి, దేశభక్తి
ధర్మం ఖర్మం
సేవా కారుణ్యం
శాంతిభద్రతల
చిరునామాగా జపిస్తే
డబ్బు హోదా అధికారం కులం
శాసిస్తోంది నాల్గు దిక్కులా!
రాజకీయమో రౌడీయిజమో
భూస్వామ్యమో కులోన్మాదమో
ఈ నల్గురూ ఒక్కరై
నడిపిస్తోంది నాల్గుపాదాలై !
ఇది 'మనవాదమో'
నాటి మనువాదమో
అయోమయ వాదమో!




దాసన్నగారి కృష్ణమూర్తి
అనంతపురము

## కౌలు రైతు శ్రేయస్సుకై, వైసిపి ప్రభుత్వ చేయూత

**వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి**
**కౌలు రైతు గుర్తింపు కార్డులతోనే సంక్షేమ పథకాల లబ్ధి**




చీరాల, జూన్ 22, ప్రజాపాలన : రైతాంగ శ్రేయస్సుకై, వ్యవసాయంపై ఆధారపడే ప్రతి ఒక్కరికి చేయూతను అందించేందుకు, ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, కౌలు రైతు సంక్షేమానికై, వైసిపి ప్రభుత్వం కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేస్తుందని, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి అన్నారు.చీరాల మండలం, దేవినూతల పంచాయతీ పరిధిలోని, ఆర్ బి కె సెంటర్ లో, కౌలు రైతు గుర్తింపు కార్డులపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి.రమణారెడ్డి మాట్లాడుతూ, కౌలురైతు కార్డు ఉంటేనే పంట నమోదు చేయటం జరుగుతుందని, ప్రభుత్వపథకాలు అందుతాయని రైతులకు వివరించి, ఆయా అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.కార్డు పొందాలంటే, కౌలుకి ఇచ్చే రైతు పొలం పాస్ బుక్ జిరాక్స్ కావాలని, ఆ రైతుకి ఒక ఎకరంపైన భూమి ఉండాలని, రక్తసంబంధీకులకు చెల్లదని తదితర వివరాలను వెల్లడించారు.కౌలు రైతు గుర్తింపు కార్డు వలన, పంటల ను ఆర్.బి.కె.లో అమ్ముకోవచ్చని,పంట నష్టపరిహారంతో పాటు,పంటల భీమా, ఎస్సీ, ఎస్టీ, బిసి లైతే, రైతు భరోసా పథక లబ్ధి కూడా పొంద వచ్చన్నారు. రైతులందరూ ఆర్.బి.కె.సిబ్బందిని, వి.ఆర్.ఓ ను కలిసి కార్డు పొందాలని తెలియజేశారు. కార్యక్రమంలో చీరాల వ్యవసాయ సలహామండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, ఏ.ఓ సుమతి, ఆర్.బి.కె. సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## వచ్చే ఏడాది ఎమ్మెల్యే హెూదాలో కొండయ్య జన్మదిన వేడుకలు ఖాయం

**టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి**
**అత్యంత ఘనంగా టిడిపి ఇన్చార్జి కొండయ్య, ఆయన తనయుడు అమర్నాథ్ ల జన్మదిన వేడుకలు**
**ఇద్దరూ ఇద్దరే.., పార్టీ బలోపేతానికి విశేష కృషి**
**జన్మదిన వేడుకలకు హాజరైన టిడిపి అతిరథ మహారథులు**



చీరాల, జూన్ 22, ప్రజాపాలన : వచ్చే ఏడాది ఈ సమయానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉంటుందని, చీరాలలో టిడిపి ఎమ్మెల్యేగా కొండయ్య గెలిచి, ఎమ్మెల్యే హెూదాలో వచ్చే ఏడాది జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆత్మవిశ్వాసాన్ని వెలిబుచ్చారు. తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి ఎం.ఎం.కొండయ్య, ఆయన తనయుడు యువనేత యం.అమర్నాథ్ ల పుట్టిన రోజు సంద ర్భంగా, కొత్త పేటలోని టిడిపి చీరాల నియోజకవర్గ కార్యాలయంలో, వారి జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వేగేశన నరేంద్ర వర్మ, ఇతర అతిరథ మహారథులు హాజరై, టిడిపి చీరాల నియోజకవర్గ ఇంచార్జి ఎం.ఎం.కొండయ్య, యువ నేత ఎం. గౌరీ అమర్నాథ్ లకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ, చీరాలలో నిస్తేజంగా ఉన్న తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చిన ఘనత, టిడిపి ఇన్చార్జి కొండయ్యకు దక్కుతుందన్నారు. పార్టీని బలోపేతం చేయడంలో, యువ నేత అమర్నాథ్ విశేషంగా చేస్తున్నారని ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభి లాషులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నైపుణ్యం ఉన్న కార్మికులకు అమెరికాలోనే తమ వీసాను రెన్యూవల్

**భారతీయులకు బైడెన్ సర్కార్ శుభవార్త**


న్యూయార్క్ జూన్ 22 : అమెరికాలో హెచ్-1బీ వీసా(ఊ-1ః ఎతిబజీబ) మీద పనిచేస్తున్న భారతీయులకు బైడెన్ సర్కార్ ఓ శుభవార్త చెప్పింది. నైపుణ్యం ఉన్న కార్మికులకు అమెరికాలోనే తమ వీసాను రెన్యూవల్ చేసుకునే అవకాశం కల్పించనున్నది. అమెరికా ప్రభుత్వం తీసుకున్న కొత్త నిర్ణయం అనేక మంది భారతీయులకు లాభం చేకూర్చనున్నది. వీసా రెన్యువల్ కోసం విదేశాలకు వెళ్లకుండా.. అమెరికాలోనే వీసాలను రెన్యువల్ చేసే అంశంపై అమెరికా సర్కార్ త్వరలో అధికారిక నిర్ణయాన్ని ప్రకటించనున్నది. భారతీయులతో పాటు ఇతర దేశాలకు చెందిన స్కిల్డ్ వర్కర్లకు ఈ వెసలుబాటు ఉపయోగపడనున్నది.పైలెట్ ప్రోగ్రామ్‌గా ఈ ప్రక్రియను స్టార్ట్ చేస్తున్నారు. మునుముందు దీన్ని విస్తరించే అవకాశాలు ఉన్నట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తోంది. అమెరికాలో హెచ్-1బీ వీసా ఉన్న భారతీయులే ఎక్కువ. గత ఏడాది అమెరికాకు వచ్చిన వారిలో 73 శాతం ఆ వీసా ఉన్నవారే ఉన్నారు. అయితే పైలెట్ ప్రోగ్రామ్ కోసం ఎటువంటి తరహా వీసాలకు అవకాశం ఇస్తారని అడిగిన ప్రశ్నకు మాత్రం అమెరికా హోంశాఖ సరైన రీతిలో స్పందించలేదు.ప్రతి ఏడాది అమెరికా సుమారు 65 వేల హెచ్-1బీ వీసాలను ఇస్తుంది. ఆయా కంపెనీలు స్కిల్డ్ ఉద్యోగులను నియమించుకుంటుంది. దీనితో పాటు అడ్వాన్స్‌డ్ డిగ్రీ ఉన్నవారికి అదనంగా 20వేల వీసాలను జారీ చేస్తుంది. ఆ వీసాలకు మూడేళ్ల కాలపరిమితి ఉంటుంది. ఆ తర్వాత వాటిని రెన్యువల్ చేసుకునే అవకాశం కల్పిస్తారు. అమెరికా ప్రభుత్వ లెక్కల ప్రకారం.. ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ, అమెజాన్, ఆల్ఫాబెట్, మెటా సంస్థలు ఎక్కువ శాతం హెచ్-1బీ వీసాలు వాడుకుంటున్నాయి.

## బాల కార్మిక వ్యతిరేక మాసం పోస్టర్ ఆవిష్కరణ




గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం శేకూరు గ్రామంలో చైల్డ్ రైట్స్ అడ్వొకేసీ ఫౌండేషన్- క్రాఫ్ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యతిరేక మాసం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శేకూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా బాలల రక్షణ కమిటీ సభ్యులు మరియు బాలల పంచాయతీ సభ్యులు పనిచేయాలని కోరుతూ, మన గ్రామాన్ని బాలల స్నేహ గ్రామంగా తీర్చిదిద్దవలసిన బాధ్యత అందరిపై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రాఫ్ ట్రైనింగ్ కో-ఆర్డినేటర్ ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లాలో జూన్ 01 తేదీ నుండి 30 వ తేదీ వరకు బాల కార్మికల నిర్మూలన కొరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఈ రోజు శేకూరు గ్రామంలో పోస్టర్ ఆవిష్కరించి అవగాహన కల్పించడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణా కార్యదర్శీ .ఫణి ప్రవళికా మాట్లాడుతూ 18 సంవత్సరాలు లోపు బాలలను పనిలో పెట్టడం నేరమని, బాలలందరూ బడికి వెళ్లే విధంగా చేయాలని పిలుపునిస్తూ, ప్రతి పాఠశాలలో జగనన్న విద్యా కానుక అందిస్తున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో క్రాఫ్ జిల్లా కోఆర్డినేటర్ జి.వెంకయ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు భవానీ, రత్నకుమారి, సుజాత, గ్రామ సచివాలయం సిబ్బంది,డ్వాక్రా సభ్యులు,బాలల పంచాయితీ బాలలు పాల్గొన్నారు.

## టీడీపీ వైఖరిపై కమలనాథుల్లో సందేహాలు




విజయవాడ, జూన్ 22, : బీజేపీకి చేరువ కావాలని భావిస్తున్న తెలుగుదేశం పార్టీ వైఖరిపై కమలనాథుల్లో ఇంకా సందేహాలు వీడలేదు. రెండు రాష్ట్రాల్లో టీడీపీతో అనుసరించాల్సిన వైఖరిపై స్పష్టత కొరవడింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటును అందిపుచ్చుకోవాలనే ఆలోచన బీజేపీలో కూడా ఉండటంతో పొత్తులపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో బిజేపితో తెలుగుదేశం పార్టీ పొత్తుల వ్యవహారంపై సస్పెన్స్ కొనసాగుతోంది. విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం బీజేపీతో-టీడీపీ పొత్తు అనివార్యమైతే అది ఏపీకి మాత్రమే పరిమితమవుతుందని చెబుతున్నారు.తెలంగాణలో టీడీపీ ఓటు బ్యాంకును తమకు అనుకూలంగా మార్చుకోవాలని తెలంగాణ బీజేపీ నేతలు భావిస్తున్నా దానిపై బీజేపీ అధినాయకత్వం సానుకూలత వ్యక్తం చేయలేదని చెబుతున్నారు. తెలంగాణలో టిడిపితో బంధం కేవలం "సానుకూల వైఖరి, సందేశాల'' వరకే బిజేపి పరిమితం అవుతుందని చెబుతున్నారు.ఏపిలోని జగన్ ప్రభుత్వానికి కేంద్రం ఇతోధికంగా ఆర్థిక సహాయం అందిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు కేంద్రం ఆర్థిక సహకారం కొనసాగుతుందని బిజేపి వర్గాలు చెబుతున్నాయి. దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వైసీపీతో తెగదెంపులు చేసుకోకుండా జాగ్రత్త పడుతున్నట్లు చెబుతున్నారు.ఏపీ తెలంగాణలో ఎన్నికల పొత్తులు, రాజకీయ అవగాహనలు పూర్తిగా మోదీ కనుసన్నల్లోనే జరుగుతున్నాయని బీజేపీ నేతలు చెబుతున్నారు. ప్రధాని మోడి ఎవరితోనూ నేరుగా సంప్రదింపులు జరిపే అవకాశం లేకపోయినా, ఆయన ఆలోచనలకు అనుగుణంగానే ఏ నిర్ణయమైన ఉంటుందని చెబుతున్నారు.తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీతో కలిసి ఎన్నికల బరిలో దిగాలనే ప్రతిపాదనలపై బీజేపీలోని ఓ వర్గం వ్యతిరేకిస్తోంది. చంద్రబాబు తమను గతంలో "వెన్నుపోటు" పొడిచారని, మిత్రధర్మానికి విరుద్ధంగా వ్యవహరించారని ఆ వర్గం ఆరోపిస్తోంది. ఇప్పుడు మళ్లీ ఎన్నికల్లో వైసీపీ వ్యతిరేక ఓటు బ్యాంకును అందుకోడానికి బీజేపీని కలుపుకుపోవాలనే చంద్రబాబు వ్యూహాలకు "చెక్" పెట్టేలా నిర్ణయాలు ఉండాలని చెబుతున్నారు.ఈ పరిణామాల నేపథ్యంలో టీడీపీ అవగాహన కుదిరినా,గతంలో మాదిరి అభ్యర్థుల ఎంపిక నుంచి ఎన్నికల ప్రచారం వరకు అన్నిట్లో జోక్యం చేసుకునే విధానాలకు స్వస్తి పలకాలని బీజేపీ భావిస్తోంది. బీజేపీకి కేటాయించే స్థానాల్లో టీడీపీ నాయకుల జోక్యం, డమ్మీలను పోటీలో ఉంచడం వంటి చర్యలపై అప్రమత్తంగా ఉండాలనే సూచనలు కూడా ఆ పార్టీ నేతలు అంతర్గత సంభాషణల్లో చెబుతున్నారు.ఏపీలో టిడిపిని వ్యూహాత్మకంగా వినియోగించుకోవడం వరకే పరిమితం కావాలని ఆ పార్టీ ఆలోచనగా కనిపిస్తోంది. "అన్ని జాగ్రత్తలతో" బాబుతో పొత్తులు కుదుర్చుకునే అవకాశాలు లేకపోలేదని బీజేపీ నేతలు చెబుతున్నారు. మాజీ సిఎం కిరణ్‌కుమార్ రెడ్డి తరహాలో బీజేపీలోకి త్వరలో మరికొంత మంది నాయకుల్ని చేర్చుకోవడం ద్వారా బలమైన అభ్యర్థుల్ని పోటీలోకి దింపాలని బీజేపీ భావిస్తోంది.ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ 10 లోకసభ స్థానాలు, 20 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయడానికి బిజేపి సమాయత్తం అవుతోంది. అదే సమయంలో బీజేపీలో ఉంటూ టీడీపీకి అనుకూలంగా వ్యవహరించే నేతలకు చెక్ పెడతారని ప్రత్యర్థులు చెబుతున్నారు.పైకి బిజేపి నేతలుగా కనిపిస్తూ, టిడిపి క్షేమాన్ని కోరుకునే వారికి ఈసారి ఎన్నికల్లో బిజేపి అభ్యర్థులుగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వకూడదని పార్టీ అగ్ర నాయకత్వం భావిస్తున్నట్లు చెబుతున్నారు. బిజేపిలోకి వచ్చిన మాజీ టిడిపి నేతలకు తిరిగి చంద్రబాబే అవకాశం ఇవ్వాలని వైరివర్గం నేతలు చెబుతున్నారు. బిజెపి అభ్యర్థులను కూడా నిర్ణయించే పెత్తనాలను ఇప్పుడు ఒప్పుకునే పరిస్థితులు లేవంటున్నారు.

## శ్రీచైతన్య స్కూల్లో పుస్తకాలు అమ్మకం..అడ్డుకున్న ఎస్ఎఫ్ఐ నేతలు

విజయనగరం :బొబ్బిలి పట్టణంలో ఉన్న శ్రీచైతన్య స్కూల్లో యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలను అమ్ముతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు అమ్మడంతో ఎస్ఎఫ్ఐ నేతలు పుస్తకాలు అమ్మకాన్ని అడ్డుకున్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పుస్తకాలు అమ్మకూడదు. నిబంధనలను శ్రీచైతన్య స్కూల్ యాజమాన్యం ఉల్లంఘించి అధిక ధరలకు పుస్తకాలను అమ్ముతున్నారు. అధిక ధరలకు పుస్తకాలు అమ్మి తల్లిదండ్రులను దోపిడీ చేయడంతో ఎస్ఎఫ్ఐ నాయకులు కె. మణికుమార్, కె. డేవిడ్, బి.తేజ, కె. శ్రీను, ఎన్. కోటి అడ్డుకున్నారు. శ్రీచైతన్య స్కూల్లో పుస్తకాలు అమ్మకాలపై విద్యాశాఖ అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. శ్రీచైతన్య దోపిడీకి విద్యాశాఖ అధికారులు కొమ్ముకాస్తున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు అమ్మి తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్న శ్రీచైతన్య స్కూల్ ను సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# ఆంగ్ల మాధ్యమాన్ని ప్రాధమిక విద్య నుంచి ప్రవేశ పెట్టడం ముఖ్య మంత్రి దార్శనికత, దూర దృష్టి కి నిదర్శనం: సి. ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి జూన్. 22 : ఆంగ్ల మాధ్యమాన్ని ప్రాధమిక విద్య నుంచి ప్రవేశ పెట్టడంలో ముఖ్య మంత్రి దార్శనికత, దూర దృష్టి స్పష్టమౌతున్నాయని, సి. ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు అన్నారు. స్థానిక మొఘల్రాజపురం లోని సి. ఆర్. మీడియా అకాడమీ కార్యాలయం లో "విద్య ఉపాధి అవకాశాలు – ఆంగ్ల మాధ్యమం ఆవశ్యకత" అంశం పై గురువారం నిర్వహించిన సదస్సు కు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాబోయే తరానికి ప్రపంచ వ్యాప్త ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందించే ఇంగ్లీషు మీడియం విద్య ను ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ ప్రోత్సహించారని ఆయన అన్నారు. దీనిపై ఎవరికీ అభ్యంతరం ఉండాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. ఉన్నత పదవుల్లో వున్నవారు, సమాజంలో ఉన్నత స్థానాన్ని పొందినవారు పేద పిల్లల కు ప్రభుత్వం కల్పించే ఇంగ్లీషు మీడియం విద్యను వ్యతిరేకించడం తగదు అన్నారు. ఇంగ్లీషు విద్యను ప్రోత్సహించడం అంటే, తెలుగు భాషకు ద్రోహం తలపెట్టినట్లు కాదనే విషయం ఈ వర్గం పెద్దలకు ఎందుకు బోధ పడడంలేదో తమకు అర్థం కావడం లేదన్నారు. ఇంగ్లీషు కున్న ప్రాధాన్యత దృష్ట్యా చిన్న వయస్సు నుంచి నేర్చుకుంటే, ఆ భాషలో ప్రావీణ్యం ఏర్పడుతుం దన్నారు. ఈ సందర్భంగా పూలబాల వెంకట్ రచించిన "ఇండియన్ సోనెటీర్" అనే ఆంగ్ల పద్య సంపుటిని చైర్మన్ ఆవిష్కరించారు. నవ రత్నాలు అమలు, పర్యవేక్షణ కమిటీ వైస్ చైర్మన్ ఏ. ఎన్. నారాయణ మూర్తి మాట్లాడుతూ,ఇంగ్లిష్ ప్రపంచ వ్యాప్తంగా అనుసంధానం భాష అన్నారు. అనంతపురం కుచెందిన "సత్య నాదెండ్ల", తమిళనాడు కు చెందిన "సుందర్ పిచాయ్" లు ఈ రోజు ప్రపంచ ప్రసిద్ధి చెందిన సంస్థలకు నాయకత్వం వహిస్తున్నారంటే ఇంగ్లిష్ నేర్చుకున్నందువల్లనే అని ఆయన అన్నారు. అరుదైన ప్రజ్ఞ తో, ఆంగ్ల కవిత్వ ప్రక్రియ "సోనెట్" ప్రయోగంతో పుస్తకాన్ని వెలువరించిన పెంకట్ పూలబాల ను ఆయన అభినందించారు.ప్రొ. ఎస్.ఏ. రహీమాన్ సాహెబ్ మాట్లాడుతూ,21 వ శతాబ్దంలో విద్యార్థుల భవిష్యత్తు ఆంగ్లం లో వారికివున్న ప్రావీణ్యం పై ఆధార పడుతుందన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెస్సర్ గ తమకున్న 47 సంవత్సరాల బోధనా అనుభవం తో చెబుతన్నామని సమాజంలో ఆంగ్ల విద్య నేర్చుకోక పోతే, కూపస్థ మండూకంలా మిగిలిపోవడం జరుగుతుందని ఆయన అన్నారు. తెలుగు భాష మన మనుగడకు ఎంత ఉపయోగ పడుతుందో, వృత్తికి, జీవనోపాధికి ఇంగ్లిష్ భాష అంత ఉపయోగ పడుతుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరికి తల్లి తొలి గురువని, పిల్లలు ఏభాషలో చదవాలనేది నిర్ణయించే అధికారం తల్లిదేనని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముందు కు వచ్చి ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశ పెట్టడం హర్షించదగినదని ఆయన అన్నారు. సి. ఆర్. మీడియా అకాడమీ సెక్రెటరి మామిళ్ళ పల్లి బాల గంగాధర తిలక్ మాట్లాడుతూ, భావాన్ని వ్యక్తీకరించే దే భాష అన్నారు. ఏ భాష నైనా ఇష్టంగా నేర్చుకోవడం ముఖ్యమన్నారు. కవిత్వాన్ని ప్రేమించేవారు భాషను తొందరగా నేర్చుకోగలరని తమ అధ్యాపకులు చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. ఆంగ్లంలో కవిత్వం వ్రాయడం అంత సులువైనది కాదని ఆయన అన్నారు. "ఇండియన్ సానెటీర్" ఆంగ్ల కవితల రచయిత వెంకట్ పూలబాల ను ఆయన అభినందించారు. ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి.వి.ఆర్. కృష్ణం రాజు మాట్లాడుతూ, పాత్రికేయులకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా మీడియా అకాడమీ పనిచేయాలని కోరిన తొలితరం పాత్రికేయుల్లో తాము కూడా ఉన్నామన్నారు.ఇన్ని కార్యక్రమాలు విరామం లేకుండా చేపట్టడం కొమ్మినేనికి మాత్రమే సాధ్య మని ఆయన అన్నారు. సానెట్ ఆంగ్ల కవిత్వ ధోరణి లో ఒక విశిష్ట మైన ప్రక్రియ అని ఆయన అన్నారు. ఈ ప్రక్రియలో వెంకట్ పూలబాల రాణించారన్నారు. వారి ఇతర రచనలు సైతం తెలుగులో ఆదరణకు నోచుకున్నాయని ఆయన అన్నారు.డా. వెంకట నారాయణ మాట్లాడుతూ వివిధ దేశాల్లో భారతీయులు ఉద్యోగ ఉపాధి రంగాల్లో రాణిస్తున్నారంటే దానికి కారణం ఇంగ్లీష్ భాషలో వారికివున్న ప్రజ్ఞ వల్లనే అని అన్నారు. ఇంగ్లీష్ అంతర్జాతీయ భాష అన్నారు. దేవకొండ అంజన మాట్లాడుతూ భాష ను నేర్చుకోవడంతో పాటు, దైనందిన వ్యవహారాల్లో భాషను ఉపయోగించే తీరుతెన్నులు తెలిసి వుండాలన్నారు. వివిధ భాషలు నేర్చుకోవడం ఏంతో అవసరమని ఆమె సూచించారు. సానెటీర్" పుస్తక రచయిత పూలబాల వెంకట్ మాట్లాడుతూ, తాము రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించినందుకు మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావుకు కృతజ్ఞతలు చెప్పారు. 'సానెట్' కు ఇంగ్లిష్ సాహిత్యంలో ఒక విశిష్ట స్థానం వుందన్నారు. 14 పంక్తులు కలిగి, అంత్యాను ప్రాస తో పద్యం నడవాల్సి వుంటుందన్నారు. ప్రతి ఆంగ్ల కవి 'సోనెట్' ప్రక్రియ ప్రయోగంలో తమ ప్రతిభ నిరూపించుకోవాలని తహ తహలాడుతారని ఆయన పేర్కొన్నారు. 'సోనెట్' కవితా వైభవంలో భావోద్రేకం (ఎవొకేషన్స్) ప్రధానంగా కనిపించే లక్షణమని ఆయన తెలిపారు. "భారత వర్ష" అనే పద్య గద్య కావ్యాన్ని తెలుగు లో రచించామని ఆయన చెప్పారు. అలవోకగా తెలుగు, ఇంగ్లిష్ పద్యాలను రాగయుక్తంగా ఆలపించి సభికులను ఆయన ఆశ్చర్య పరిచారు.అకాడమీ చైర్మన్ ఓ.ఎస్.డి ఎస్. శ్రీనివాస జీవన్ వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో అకాడమీ ఎస్. ఓ. శ్రీ ఎం. ఎస్. ఎన్. రావు, కంటెంట్ ఎడిటర్ కలమండ శరత్ బాబు , తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలో మురికి నీరు పేరుకు పోయి దుర్వాసన వెదజల్లుతుంది...



గోకవరం ప్రజాపాలన జూన్ 22: హెడ్ క్వార్టర్ గోకవరం విద్యుత్ సబ్స్టేషన్సమీపంలో మైనార్టీ సోదరులు నివసిస్తున్న అహ్మద్ జానీ కాలనీలో డ్రైనేజీ నిండిపోయిమురికి నీరు వెళ్లే దారి లేక దుర్వాసన వెదజల్లుతుందని తద్వారాఅంటు వాదులు ప్రబలే అవకాశం ఉందని ఈ డ్రైనేజీలో పేరుకుపోయిన మురికి నీటిని చెత్తా చేదరాలు తొలగించి డ్రైనేజీ నుండి నీరు సక్రమంగా బయటికివెళ్లే విధంగా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని మైనార్టీ కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు రానున్న వర్షాకాలంలో మరింత ఈ నీరు పెరిగి ఇల్లల్లోకి ప్రవేశించి ప్రజలు రోగాలబారిన పడే అవకాశం ఉందని అన్నారు పంచాయితీ అధికారులు ఈ డ్రైనేజ్ సమస్యపై ప్రత్యేక దృష్టిసారించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు..

## మద్యపానం నిషేధం అంతా బూటకం..

**నాణ్యతలేని మద్యం అమాయక ప్రాణాలతో చెలగాటం..**
**జనసేన పార్టీ మండల మహిళా కన్వీనర్ రాజ్యలక్ష్మి..**




గోకవరం ప్రజాపాలన జూన్ 22:రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు మద్యపానం నిషేధం అంటూ ప్రకటించి ఇప్పుడు మద్యపానాన్ని తన ప్రభుత్వమే విక్రయించేలా చేశారని విమర్శించారు మాటతప్పం మడం తిప్పం అన్న మీరు మాట తప్పారని జనసేన పార్టీ మండల మహిళ కన్వీనర్ రాజ్యలక్ష్మి ఆరోపించారు తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం లో నాణ్యత లేని మద్యంతాగి ఇరువురు ప్రాణాలు కోల్పోయారని మద్యపానం నిరుపేద కుటుంబాలను చిన్న భిన్నం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ఇటువంటి నాణ్యతలేని మద్యం విక్రయాలను నిషేధించి నిరుపేద కుటుంబాల మనప్రాణ రక్షణ కల్పించాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం ప్రకారం మద్యపాన నిషేధించే దిశగా చర్యలు తీసుకుంటామని ప్రకటించి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సీఎం జగన్ ఇచ్చిన మాటను అమలు చేయలేకపోయారని మహిళలను మోసగించారనిజనసేన పార్టీ మండల మహిళా కన్వీనర్ రాజ్యలక్ష్మి ఆరోపించారు రాత్రి పగలు తేడా లేకుండా శ్రమించి కష్టపడిన సొమ్ము భారీగా పెరిగిన ఈ మధ్యనికే ఖర్చు చేస్తున్నారని ఈ మధ్య వల్లే మహిళలపై అత్యాచారాలు, లైంగికవేధింపుల,పెరిగిపోతున్నాయని అన్నారు ఇటువంటి నాణ్యత లేని మద్యపానం విక్రయాలను నిషేధించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## విజయసాయి రెడ్డిని కలిసిన ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం, తాడేపల్లి లో ఈరోజు పార్టీజాతీయ ప్రధాన కార్యదర్శి రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి గారు నిర్వహించిన పార్టీ ముఖ్య సమావేశంలో పాల్గొన్న వైయస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మరియు రామచంద్రపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్...

## జగనన్న ఆణిముత్యాలుకు అవార్డులు అందజేత



గోకవరం,ప్రజాపాలన జూన్ 22 :గోకవరం మండలం తంటికొండ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో గురువారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు మండల సచివాలయం కన్వీనర్ దాసరి రమేష్ నగదును అవార్డులు అందజేశారు పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మడికి మైనర్ బాబు గ్రామ సర్పంచ్ బదిరెడ్డి సత్యనారాయణమ్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు

## ఈ నెల 24న దళిత విద్యార్థులకు నగదు పురస్కారాలు: జై భీమ్ ఎస్సీ వేల్ఫేర్ సొసైటి సభ్యులు



గుడివాడ : ఈ నెల 24న 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జై భీమ్ ఎస్సీ వెల్ఫేర్ సొసైటీ కృష్ణాజిల్లా అధ్వర్యంలో నగదు పురస్కారాలు అందిస్తున్నటు అధ్యక్షుడు కోడూరు కృష్ణారావు, ట్రజరర్ సింగవరపు నాగమల్లిఖార్జునరావు, ఉపాధ్యక్షులు రేమల్లి నీలాకాంత్(పసి), బండి గోవర్ధనరావులు తెలిపారు. గురువారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలో 24న జరిగే కార్యక్రమం బ్రోచర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 24 శనివారం సాయంత్రం 5 గంటలకు స్థానిక ఐఎంఏ ఎదురుగా గల ఘంటసాల ఫంక్షన్ హాల్లో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఎస్సీ విద్యార్థిని విద్యార్థులకు నగదు పురస్కారం అందిచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కన్సరేటర్ అఫ్ ఫారెస్టు ఎన్.ప్రదీప్కుమార్, మాజీ జనరల్ పోలీసు డైరెక్టర్ టి.సునీల్కుమార్, ఎమ్మెల్యే కైలే అనిల్, మాజీ రాష్ట్ర కమీషనర్ ఆఫ్ ఇన్కాంట్యాక్స్ ఉప్పులేటి దేవిప్రసాద్, మాజీ ఐఎఫ్ఎస్లు జూపూడి ప్రసాద్, కాకోల్లు బస్మకరరావులు పాల్గొట్లునట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి జై భీమ్ ఎస్సీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, దళిత సోదరలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వృద్దుల నేస్తం జనసేన రామకృష్ణ

**గుర్తు తెలియని వృద్ధుడిని**
**ఆశ్రమంలో చేర్పించి మాన్వతాన్ని చాటిన వైనం**



గుడివాడ : గుర్తుతెలియని వృద్ధునికి అండగా నిలిచి వృద్ధుల నేస్తంగా మరోసారి రుజువు చేసుకున్న జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె)ను పలువురు అభినందించారు. గురువారం స్థానిక తాశీల్థార్ కార్యాలయం వద్ద ప్రకాశం జిల్లా కరిచేడు గ్రామానికి చెందిన 75సం॥ల నందిగం సామ్యేలు గత 4రోజల నుండి నడవలేని స్థితిలో ఉండడంతో పలువురు జనసేన అర్కెకు సమాచరం అందించారు. వెంటనే స్పందించిన ఆర్కె మందపాడులో నిరాశ్రుయులు కేంద్రంలో వృద్ధుడిని చేర్పించి అన్ని సౌకరలు కల్పించారు. వృద్ధుడు తెలిపిన వివారల ప్రకారం తన కుమార్డు గుడివాడలోనే ఉన్నడని తను అడ్రసును మర్చిపోవడం జరిగిందని తెలిపాడు. వృద్ధులు, అనాధలు, పట్టణంలో ఏదైన శుభకార్యంలో మిగిలిపోయిన ఆహరన్ని అందిచడం, అనాధలైన మృతులకు దహనసంసకరాలు నిర్వహించి, డాక్టరేటును సాధించిన ఆర్కెను పట్టణంలోని పలువురు అభినందిచారు. ఈ సందర్బంగా అర్కె మాట్లాడుతూ మాకు సమాచరం అందించిన పట్టణ మీడియా ప్రతినిధులు, ఎన్జీవోస్ సభ్యులు ప్రతేక ధన్వవాదలు తెలిపారు.

## నేడు నూజివీడులో టిడిపి బస్సు ప్రచార చైతన్య యాత్ర



నూజివీడు, జూన్ 22, ప్రజాపాలన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో బస్సు ప్రచార చైతన్య యాత్రను చేపట్టినట్లు నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ముద్రబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడు మండలం బత్తులవారి గూడెం గ్రామంలో మండల టిడిపి అధ్యక్షులు ముసునూరు రాజా నివాసం వద్ద ఆయన గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు నూజివీడు పట్టణంలో బస్సు ప్రచార చైతన్య యాత్ర ప్రారంభమై మండలంలోని బత్తులవారి గూడెం వరకు కొనసాగుతుందన్నారు. నూజివీడు పట్టణంలోని ఆర్ఆర్ పేటలో అన్నా క్యాంటీన్ వద్ద సెల్ఫీ ఛాలెంజ్ తో నియోజకవర్గంలో బస్సు చైతన్య ప్రచార యాత్రను ప్రారంభించుకుని కోర్టు భవనాల సెంటర్ వద్ద రూరల్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న పోలీస్ క్వార్టర్స్ వద్ద మరో సెల్ఫీ ఛాలెంజ్ తో కొనసాగుతూ యనమందల, సుంకొల్లు మీదుగా బత్తుల వారి గూడెం చేరుకోవడం జరుగుతుందన్నారు. టిడిపి మహానాడు సందర్భంగా టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో ప్రకారం 2024 సాధారణ ఎన్నికలలో టిడిపి అధికారంలోకి రాగానే మహిళలకు అగ్ర తాంబూలం ఇవ్వనున్నట్లు వివరించారు. మునుపెన్నడూ లేని విధంగా మహిళలకు అన్నింట ప్రాధాన్యతనిస్తూ, మహిళల ఆర్థిక పురోభివృద్ధి తోనే సమాజం వేగంగా అభివృద్ధి సాధించగలదని నిరూపించనున్నట్లు తెలిపారు. టిడిపి మేనిఫెస్టోలోని ఇతర విషయాలను, జగన్ పాలనలో కొనసాగుతున్న దోపిడీపై విస్తృత ప్రచారం చేయడమే టిడిపి బస్సు ప్రచార చైతన్య యాత్రల ముఖ్య ఉద్దేశంగా ముద్రబోయిన వెంకటేశ్వరరావు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ముసునూరు రాజా, రైతు సంఘం నేత వెంకట్ రెడ్డి, టిడిపి అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చేతబడి కలకలం

**భయభ్రాంతులవుతున్న గ్రామీణ ప్రజలు**

నూజివీడు, జూన్ 22, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు మండలం పడమర దిగవల్లి గ్రామంలో నూజివీడు – ధర్మాజీగూడెం ప్రధాన రహదారి వెంబడి చేతబడి ఆనవాళ్లు కనిపించడంతో అటుగా వెళుతున్న వాహన చోదకులు, పాదచారులు, పశువుల కాపరులు, స్థానికులు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. గతంలోనూ ఇదే మాదిరిగా రెండు మూడు పర్యాయాలు రోడ్ల వెంట చేతబడి చేసిన ఆనవాళ్లు కనిపించినట్లు స్థానికులు తెలియజేస్తున్నారు. చేతబడి చేసిన సమయంలో అటుగా ముందు వెళ్లే వారిపై తీవ్ర ప్రభావం చూపుతోందని పెద్దలు తెలియచేస్తున్నారు. కొబ్బరికాయలు, కోడిగుడ్లు, వెంట్రుకలు, పాత ఇనుపమేకు, చిన్న బొమ్మలు, ఎముకలు, పుర్రెలు, ఎరుపు, తెలుపు, నలుపు రంగులతో తయారుచేసిన అన్నం ముద్దలు, నల్లని కోడి చేతబడి కి వినియోగించిన ఆడవాళు కనిపిస్తున్నాయి. అమావాస్య రోజుల సమీపములో ఇలాంటి చర్యలకు కొందరు పాల్పడుతున్నట్లు స్థానిక ప్రజలు తెలిపారు. జనం సంచరించే రహదారుల వెంబడి చేతబడి ద్రవ్యాలను ఉంచడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారులు సమగ్ర విచారణ నిర్వహించి దోషులను కఠినంగా శిక్షించడం ద్వారా నెలకొని ఉన్న భయాందోళనలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## బాధితునికి అండగా "తదేకం ఫౌండేషన్"



గోకవరం ప్రజా పాలన జూన్22: గోకవరం మండలం రంపఎర్రంపాలెం గ్రామానికి చెందిన వన్ను వీరబాబు అనే వ్యక్తి ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు ఆయన చేతి వేళ్లను కోల్పోవడం జరిగింది. ఈ విషయాన్ని అదే గ్రామానికి చెందిన జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం "తదేకం ఫౌండేషన్"దృష్టికి తీసుకువెళ్లి ఆ వ్యక్తికి 35 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇప్పటివరకు ప్రభుత్వం తరపున ఆయనకు ఎటువంటి సహాయం కానీ, భరోసా గాని లభించలేదని అన్నారు. ఆ బాధితులకి ప్రభుత్వం కనీసం పెన్షన్ అయినా మంజూరు చేయాలని కోరుతున్నట్లు మణిరత్నం తెలిపారు. ఈ సందర్భంగా బాధితుడు వీరబాబు మాట్లాడుతూ తదేకం ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సురపురెడ్డి రామకృష్ణ, కాళ్ళ సత్యవతి, పూడి దుర్గాప్రసాద్, శీలం కృష్ణార్జునుడు తదితరులు పాల్గొన్నారు...

# డేంజర్ జోన్ లో పూజా హెగ్డే కెరీర్..!

మాస్క్ తో వెండితెరకు పరిచయమై తెలుగులో ఒక లైలా కోసం సినిమాతో పరిచయమైన భామ పూజా హెగ్డే ఆ తర్వాత వరుణ్ తేజ్ మొదటి సినిమా ముకుందలో ఛాన్స్ అందుకుంది. తెలుగులో చేసిన రెండు సినిమాలు ఆకట్టుకోలేక పోవడంతో పూజా హెగ్డే మీద ఐరన్ లెగ్ ముద్ర వేశారు. అదే టైం లో బాలీవుడ్ లో హృతిక్ రోషన్ కి జోడీగా చేసిన మొహంజోదారో సినిమా కూడా ఫ్లాప్ అవడంతో అమ్మడి మీద విపరీతమైన నెగిటివిటీ వచ్చేసింది. ఆ టైం లోనే హరీష్ శంకర్ అల్లు అర్జున్ కాంబినేషన్ లో వచ్చిన దువ్వాడ జగన్నాథం సినిమా అవకాశం దక్కింది. ఆ సినిమా కమర్షియల్ గా వర్క్ అవుట్ అవడంతో పూజా బేబ్ కి లక్ కలిసి వచ్చింది. డీజే నుంచి అవకాశాల విషయంలో వెనక్కి తిరిగి చూసుకోని పూజా హెగ్డే వరుస స్టార్ సినిమాలు చేస్తూ వచ్చింది. సినిమాల్లో తన గ్లామర్ షోతో మెప్పిస్తూ వస్తున్న అమ్మడికి మళ్లీ టాలీవుడ్ లో డేంజర్ బెల్స్ మోగుతున్నట్టు తెలుస్తుంది. టాలీవుడ్ లో పూజా బేబీ కెరీర్ దాదాపు ముగిసినట్టే అనిపిస్తుంది. చేతిలో మహేష్ గుంటూరు కారం సినిమా మాత్రమే ఉంది. ఆ సినిమా నుంచి కూడా అమ్మడు ఎగ్జిట్ అయినట్లు వార్తలు వస్తున్నాయి. గుంటూరు కారంలో పూజా హెగ్డే కొనసాగుతుందా లేదా అన్నది త్వరలో తెలుస్తుంది. మహేష్ సినిమా తర్వాత కూడా అమ్మడికి మరో స్టార్ ఛాన్స్ ఏది రాలేదు. అంతేకాదు అవకాశాల కోసం రెమ్యునరేషన్ తగ్గిస్తానని చెప్పినా కూడా పూజా ని ఎవరు పట్టించుకోవట్లేదని తెలుస్తుంది. రీసెంట్ గా ఒక స్టార్ హీరో సినిమా ఆఫర్ చేతిదాకా వచ్చి చేజారినట్టు టాక్. అది అలా జరగడం వెనుక రీజన్ ఏంటో తెలియదు కానీ ప్రస్తుతం టాలీవుడ్ లో పూజా హెగ్డేకి బ్యాడ్ టైం నడుస్తుందని చెప్పొచ్చు. పోనీ బాలీవుడ్ లో ఏమైనా కెరీర్ ఆశాజనకంగా ఉందా అంటే అక్కడ ఇంకా సక్సెస్ కోసం ఫైట్ కొనసాగిస్తూనే ఉంది పూజా హెగ్డే. లాస్ట్ ఇయర్ వరకు సూపర్ ఫాం లో



ఉన్న బుట్ట బొమ్మ కెరీర్ సడెన్ గా ఇలా డైలమాలో పడటం అందరిని షాక్ అయ్యేలా చేస్తుంది. అందుకే ఇప్పుడు ఎలాంటి సినిమా అయినా చేస్తానని అంటుంది. ఫిమేల్ సెంట్రిక్ సినిమాలకు కూడా తాను రెడీ అంటుంది పూజా హెగ్డే. మహేష్ గుంటూరు కారం తర్వాత అయినా అమ్మడికి వరుస ఛాన్స్ లు వస్తాయా లేదా అన్నది చూడాలి.

# తన తోటి హీరోస్ పై పవన్ కామెంట్స్ వైరల్.!

ప్రస్తుతం టాలీవుడ్ హీరో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా సహ తన పొలిటికల్ పనుల్లో కూడా బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. మరి ఈ మధ్యనే తన జనసేన పార్టీ వారాహి యాత్ర ని తాను స్టార్ట్ చేశారు. అయితే ఈ యాత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా మన టాలీవుడ్ ఇతర స్టార్ హీరోస్ కోసం మాట్లాడుతూ వస్తుండడం ఒకింత ఆసక్తిగా మారింది. ఇక నిన్న కూడా మహేష్, ప్రభాస్, ఎన్టీఆర్,అల్లు అర్జున్ సహా రామ్ చరణ్ లపై కూడా చేసిన కామెంట్స్ వైరల్ గా మారాయి. వీరంతా నా కన్నా స్టార్స్, ఇతర రాష్ట్రాల్లో కూడా మంచి గుర్తింపు ఉన్న హీరోలు ఇది ఒప్పుకోవడానికి నాకెలాంటి ఇబ్బంది లేదని అయితే సినిమా పరంగా వీరందరూ నాకు ఇష్టమే అయితే రాజకీయాల్లో రైతు సమస్యలు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి అంటే వారి అభిమానులు నాకు అండగా ఉండాలి అని పవన్ కోరారు. దీనితో ఇప్పుడు పవన్ ఈ



కామెంట్స్ వైరల్ గా మారగా ఆల్రెడీ సోషల్ మీడియాలో అందరి హీరోల అభిమానుల ఫ్యాన్స్ కూడఈ కామెంట్స్ పై స్పందిస్తూ పవన్ కి తోడుంటాం అని మాటిస్తున్నారు.


# బాలీవుడ్ ఎంట్రీపై యష్ మాస్ రిప్లై వైరల్.!



ప్రస్తుతం పాన్ ఇండియా వైడ్ కూడా మంచి క్రేజ్ అండ్ మార్కెట్ ఉన్న హీరోస్ లో అయితే కన్నడ రాకింగ్ స్టార్ యష్ కూడా ఒకరు. మరి యష్ హీరోగా నటించిన తన లాస్ట్ గత చిత్రాలు "కేజీయఫ్" తో సెన్సేషనల్ మార్కెట్ ఓపెన్ చేసిన తాను ప్రాజెక్ట్ విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. అయితే ఈ గ్యాప్ లో యష్ బాలీవుడ్ ఎంట్రీ ఉంటుంది అని పలు ఊహాగానాలు అయితే వచ్చాయి కానీ లేటెస్ట్ గా తాను బాలీవుడ్ ఎంట్రీపై స్పందించడం వైరల్ గా మారింది. అయితే లేటెస్ట్ గా కన్నడ మీడియా చిన్నపాటి మీడియా ఇంటరాక్షన్ లో బాలీవుడ్ ఎంట్రీ ఉంటుందా అని మీడియా వారు అడగ్గా యష్ అయితే దానికి మాస్ రిప్లై ఇవ్వడం వైరల్ గా మారింది. నేనెక్కడికి వెళ్లను అని అందరినీ నేనున్న చోటుకే రప్పిస్తా అని సమాధానం ఇచ్చాడు. దీనితో ఈ క్రేజీ అండ్ మాస్ రిప్లై అయితే ఫ్యాన్స్ లో వైరల్ గా మారగా తాను బాలీవుడ్ లోకి అయితే వెళ్ళను అని కూడా క్లారిటీ ఇచ్చేసారు.

# రవితేజ 100 కోట్ల డీల్ ?

మాస్ మహారాజ్ రవితేజ ప్రస్తుతం జెట్ స్పీడ్ తో సినిమాలు చేసుకుంటూ దూసుకుపోతున్నాడు. హిట్ ఫ్లాప్ పక్కన పెట్టి బ్యాక్ టూ బ్యాక్ సినిమాల తో వస్తున్నాడు. ఏడాదికి కనీసమా 3 నుంచి 4 సినిమాలు రిలీజ్ చేయడవే లక్ష్యంగా పని చేస్తూ ఉండటం విశేషం. యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్స్ రవితేజ కి కథ చెప్పి ఇంప్రెస్ చేస్తే ఆ ప్రాజెక్ట్ పట్టాలు ఎక్కేసే ఛాన్స్ ఉంటుంది. అలా ఇప్పటి వరకు చాలా మంది దర్శకులు రవితేజ తో ఛాన్స్ లు అందుకొని స్టార్స్ గా మారారు. పూరి జగన్నాథ్ నుంచి ప్రస్తుతం బాబీ గోపీచంద్ మలినేని వరకు చాలా మంది దర్శకులని రవితేజ తన సినిమాల తో పరిచయం చేశారు. నిర్మాతలు కూడా రవితేజ తో సినిమాలు



చేయడానికి ఆసక్తి చూపిస్తూ ఉంటారు. ప్రస్తుతం మాస్ మహారాజ్ టైగర్ నాగేశ్వరరావు మూవీ చేస్తున్నాడు. దీని తర్వాత కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో ఈగల్ చేస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది. పాన్ ఇండియా లెవల్ లో భారీ బడ్జెట్ తోనే ఈ చిత్రం తెరకెక్కుతోంది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. దీంతో పాటు మరో మూడు ప్రాజెక్ట్ లు రవితేజ తో పీపుల్స్ మీడియా నిర్మాతలు నిర్మించేందుకు ఒప్పందం చేసుకున్నారంట. దీనికోసం ఏకంగా 100 కోట్ల రెమ్యునరేషన్ అతనికి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. రవితేజ ఒక్కో సినిమాకి 25 కోట్ల వరకు చార్జ్ చేస్తున్నాడు. అ లెక్కన నాలుగు ప్రాజెక్ట్స్ కి 100 కోట్లు అందుకోనున్నాడు. ఇక పీపుల్స్ లోనే ఈగల్ తర్వాత నెక్స్ట్ ప్రాజెక్ట్ కలర్ ఫోటో ఫేమ్ సందీప్ రాజ్ దర్శకత్వంలో చేయనున్నాడంట. ఇప్పటికే కథ పై డిస్కషన్స్ జరిగిపోయిందని. ఫైనల్ అవుట్ పుట్ సిద్ధం చేసే పనిలో దర్శకుడు ఉన్నట్లు తెలుస్తోంది. ఇవి కాకుండా ప్రసన్న కుమార్ బెజవాడ దర్శకత్వంలో ఒక మూవీ గోపీచంద్ మలినేని తో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో మరో సినిమా రవితేజ లైన్ లో పెట్టాడు. ఇవన్ని కూడా ఈ రెండేళ్ళ లోనే పూర్తి చేయడానికి ప్లానింగ్ చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

# "సలార్" టీజర్ డేట్ పై స్ట్రాంగ్ బజ్.!





ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ భారీ చిత్రాల్లో సెన్సేషనల్ మాస్ దర్శకుడు ప్రశాంత్ నీల్ తో చేస్తున్న బిగ్గెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం "సలార్" కూడా ఒకటి. మరి శృతి హాసన్ హీరోయిన్ గా నటించిన ఈ సినిమా పై హైప్ ఏ లెవెల్లో ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఆదిపురుష్ ని మించే ఎప్పుడు నుంచో ఈ పర్టిక్యులర్ ప్రాజెక్ట్ కోసం పాన్ ఇండియా ఆడియెన్స్ ఓ రేంజ్ లో అయితే ఆసక్తిగా ఎదురు చూస్తూ వచ్చారు. ఇక ఇదిలా ఉండగా ఈ భారీ సినిమా టీజర్ కు కూడా అంతే లెవెల్ హైప్ ఉండగా ఈ మాసివ్ టీజర్ కట్ పై ఇప్పుడిప్పుడే పాజిటివ్ వైబ్స్ మొదలయ్యాయి. ఇక ఈ జూలై లో అయితే ఈ టీజర్ ఉంటుంది అని ఆల్ మోస్ట్ సమాచారం ఫిక్స్ కాగా ఇప్పుడు అయితే డేట్ కూడా వినిపిస్తుంది. ఈ అవైటెడ్ క్రేజీ టీజర్ ని అయితే ఈ జూలై 7న లాక్ చేసినట్టుగా ఇపుడు తెలుస్తుంది. మరి దీనిపై అఫీషియల్ క్లారిటీ అయితే ఇంకా రావాల్సి ఉంది.

# బోయపాటి.. మరో బిగ్ హీరో?

టాలీవుడ్ లో మాస్ యాక్షన్ డైరెక్టర్ గా తనకంటూ ప్రత్యేకమైన బ్రాండ్ క్రియేట్ చేసుకున్న వ్యక్తి బోయపాటి శ్రీను. బాలయ్య కెరియర్ లో బ్లాక్ బస్టర్స్ గా నిలిచిన సింహ లెజెండ్ అఖండ సినిమాలని సృష్టించాడు. అలాగే బన్నీకి సరైనోడు లాంటి పవర్ ఫుల్ యాక్షన్ హిట్ ఇచ్చాడు. ప్రస్తుతం రామ్ పోతినేని హీరోగా పాన్ ఇండియా సినిమాని బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా నడుస్తోంది. దసరాకి రిలీజ్ చేయాలనే లక్ష్యంగా సినిమాని సిద్ధం చేస్తున్నారు. ఈ మూవీలో రామ్ కి జోడీగా శ్రీలీల నటిస్తోంది. రామ్ కెరియర్ లోనే భారీ బడ్జెట్ తో ఈ మూవీ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. దీని తర్వాత





నందమూరి బాలకృష్ణతోనే బోయపాటి నెక్స్ట్ ప్రాజెక్ట్ చేయనున్నారు. అఖండకి సీక్వెల్ గా ఈ మూవీ వచ్చే ఛాన్స్ ఉందని టాక్ నడుస్తోంది. పొలిటికల్ బ్యాక్ డ్రాప్ కథతో పూర్తిగా కొత్త మూవీ చేస్తాడనే మాట కూడా వినిపిస్తోంది. ఈ రెండింటిలో ఏది అనేది రామ్ మూవీ రిలీజ్ తర్వాత తెలిసే ఛాన్స్ ఉంది. ఇదిలా ఉంటే ఇప్పుడు బోయపాటిపై మరో ఇంటరెస్టింగ్ న్యూస్ తెరపైకి వచ్చింది. తమిళ్ స్టార్ హీరో సూర్యతో బోయపాటి శ్రీను పాన్ ఇండియా లెవల్ భారీ యాక్షన్ బ్యాక్ డ్రాప్ మూవీని చేయాలని అనుకుంటున్నారంట. దీనికోసం అదిరిపోయే కథ కూడా సిద్ధం చేసి సూర్యకి వినిపించడం జరిగిందనే ప్రచారం నడుస్తోంది. బాలయ్య సినిమా కంప్లీట్ అయ్యాక సూర్యతోనే సినిమా చేయాలని బోయపాటి ప్లాన్ చేసుకుంటున్నట్లు ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోంది. అయితే ఇది ఎంత వరకు వాస్తవం అనేది క్లారిటీ లేదు. ప్రస్తుతం సూర్య కోలీవుడ్ లో శివ దర్శకత్వంలో కంగువ పేరుతో పీరియాడిక్ జోనర్ లో వార్ బ్యాక్ డ్రాప్ మూవీ చేస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ శరవేగంగా సాగుతోంది. వచ్చే ఏడాది వేసవిలో ఈ చిత్రం రిలీజ్ అయ్యే ఛాన్స్ ఉంది. ఇందులో దిశా పటాని హీరోయిన్ గా నటిస్తోంది. దీని తర్వాత బోయపాటి సినిమా ఏమైనా చేసే అవకాశాలు ఉన్నాయేమో చూడాలి.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్
BUSSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
మాస్టర్ కీ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com